జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్
మంగళవారం 14 జూలై 2026

సంపుటి: 19
సంచిక: 129

పేజీలు: 12
వెల: రూ.3

RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY**
**Rimmanaguda, Gajwel-Siddipet-502312**
**Approved by PCI, New Delhi, Affiliated to JNTU Hyderabad**
**(Sponsored by Surabhi Educational Society, Regd: 3819, Estd:1990)**

**B.PHARMACY TGECET-2026 SPOT ADMISSIONS NOTIFICATION FOR A.Y 2026-27**

Interested candidates can attend spot admission for Lateral Entry (Pharmacy Diploma Students Direct 2nd year B.Pharmacy)with original certificates and prescribed fee on or before 16/07/2026 in the college premises. Admissions will be made as per guidelines given by the Convener, TGECET 2026.

# కేంద్ర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం




**పార్లమెంటులో వివిధ సమస్యలపై ప్రస్తావించాలి**

**మెట్రో, ట్రిపుల్ ఆర్ తదతిర అంశాలపై అనుమతులు రాబట్టాలి**

**ఎంపీలతో ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ**

**ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు**

**సమావేశంలో సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు హాజరు**

హైదరాబాద్,జులై13(ప్రజాజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి మిగతా 2లో..



## విద్యార్థుల్లో కులవివక్షను దూరం చేస్తున్నాం

### ఎస్సీ కమిషన్ చైర్మన్‌భేటీలో సీఎం రేవంత్

హైదరాబాద్,జులై13(ప్రజాజ్యోతి): జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. మిగతా 2లో..

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచస్థాయి గుర్తింపు

**ప్రపంచంలోనే నాలుగో స్థానం, భారత్‌లో రెండోది**

**ఇమ్మిగ్రేషన్ పరిధిలోకి భోగాపురం ఎయిర్‌పోర్టు**

న్యూఢిల్లీ,జూలై13(ప్రజాజ్యోతి): ప్రపంచంలోని అత్యుత్తమ ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎయిర్‌పోర్ట్‌ల జాబితాలో శంషాబాద్ విమానాశ్రయం నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో 140కుపైగా ఎయిర్‌పోర్టులను పరిశీలించి ఈ ర్యాంకింగ్స్ ప్రకటించారు. పిల్లల సౌకర్యాలు, భద్రత, విశ్రాంతి ప్రాంతాలు, వై ఫై, గూగుల్ రివ్యూలు వంటి అంశాల ఆధారంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మిగతా 2లో..

**ప్రతీకార దాడులకు ఇరాన్**

# ఎత్తుగడ

**ట్రంప్, నెతన్యాహులను మట్టుబెట్టే ప్లాన్**

**తాజాగా స్థానిక మీడియాలో రివెంజ్ లిస్ట్**



టెహ్రాన్,జూలై13(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై అమెరికా తాజా దాడులతో మరోమారు పశ్చిమాసిలో శాంతి కరువయ్యింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని స్థానిక మీడియా.. 13 మంది విదేశీ నేతల పేర్లతో ఉన్న రివేంజ్ లిస్ట్‌ను ప్రచురించడం గమనార్హం. ఆ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సహా పలువురు ఐరోపా నేతల పేర్లు ఉన్నాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో నాటి సుప్రీం మిగతా 2లో..

## పిటిషన్‌లో లోపాలున్నాయి

- బనకచర్లపై నోటీసులు ఇవ్వడం కుదరదు
- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం స్పష్టీకరణ
- పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడి

న్యూఢిల్లీ,జూలై13(ప్రజాజ్యోతి): పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్ల అనుసంధానం అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ వేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. మిగతా 2లో..



**నరహంతకుడు రాజ్‌కుమార్**

# ఆత్మహత్య

- రంగారెడ్డి జిల్లా పెంజర్ల పొలాల్లో మృతదేహం
- స్థానికుల సమాచారంతో రాజ్‌కుమార్ గుర్తింపు
- మృతదేహం పక్క పాయిజన్ బాటిల్ లభ్యం
- శవం పక్కనే ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు
- హత్యకు ముందు వీడియో కాల్ రికార్డు చేసిన రాజ్



రంగారెడ్డి,జూలై13(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన షాబాద్ ఆరు హత్యల కేసులో నరహంతకుడు రాజ్‌కుమార్ (29) మృతిచెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలోని ఓ వెంచర్‌లో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాజ్‌కుమార్‌గా నిర్ధారించారు. మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. మిగతా 2లో..

## ప్రతి ప్రేమ వ్యవహారం పోక్సో కేసేనా?


**పరువు కోసం తల్లిదండ్రులు కేసులు**

**పోక్సో దుర్వినియోగంపై సుప్రీం ఆగ్రహం**

న్యూఢిల్లీ,జూలై13(ప్రజాజ్యోతి): ప్రేమలో ఉన్న అమ్మాయి, అబ్బాయి కలిసి వెళ్లిపోకుండా రాష్ట్రం ఎలా అడ్డుకోగలదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. టీనేజీ వయసులో పరస్పర సమ్మతితో ఏర్పడే ప్రేమ సంబంధాలపై పోక్సో మిగతా 2లో..

కార్మిక రాజ్య బీమా సంస్థ
Employees' State Insurance Corporation

"కార్మికులందరికి ఉదారమైన మరియు సమగ్ర సామాజిక భద్రత వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది."
నరేంద్ర మోదీ
ప్రధాన మంత్రి



దేశవ్యాప్తంగా
శ్రమ జీవుల ఆరోగ్య సంరక్షణను
దృఢంగా తీర్చిదిద్దడం

ప్రారంభోత్సవం

నూతన ఓపిడి బ్లాక్, ఈఎస్ఐసి ఆస్పత్రి, సనత్‌నగర్, తెలంగాణ
మరియు
వర్చువల్ ప్రారంభోత్సవాలు

100 పడకల ఈఎస్ఐసి ఆస్పత్రి, శ్రీపెరుంబుదుర్, తమిళనాడు
100 పడకల ఈఎస్ఐఎస్ ఆస్పత్రి, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్
అప్‌గ్రేడ్ చేయబడిన 200 పడకల ఈఎస్ఐసి ఆస్పత్రి, బెల్టోల, గువహతి, అస్సాం
ఈఎస్ఐ డిస్పెన్సరీ మరియు బ్రాంచి ఆఫీస్, కోట, రాజస్థాన్
ఈఎస్ఐ డిస్పెన్సరీ, భవానిమండి, రాజస్థాన్
ఈఎస్ఐ డిస్పెన్సరీ మరియు బ్రాంచి ఆఫీస్, సురెంద్రనగర్, గుజరాత్

ప్రారంభించువారు
డా. మన్సుఖ్ మాండవియా
కార్మిక మరియు ఉపాధి మరియు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రివర్యులు, భారత ప్రభుత్వం
మంగళవారం, జులై 14, 2026 I ఈఎస్ఐసి ఆస్పత్రి, సనత్‌నగర్, తెలంగాణ

ప్రాజెక్ట్ లాభాలు

దాదాపు 53 లక్షల లబ్దిదారులకు లాభం
గరిష్ట పరిమితి లేకుండ నగదురహితమైన వైద్య సదుపాయం
గృహాల సమీపంలోనే నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ
అధునాతన వైద్య పరికరాలతో ఆరోగ్య సంరక్షణ
ఈఎస్ఐ డిస్పెన్సరీ మరియు బ్రాంచి ఆఫీస్‌లో ఒకే గొడుగు కింద నగదు లాభాలు మరియు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ




మరింత సమాచారం కోసం సందర్శించండి: https://www.esic.gov.in/
లేదా ఫోన్ చేయవలసిన టోల్-ఫ్రీ నంబర్ 1800-11-2526

కార్యక్రమం ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్కాన్ క్యూఆర్ కోడ్

# సంపాదకీయం

## గ్రామాల అభివృద్ధి పట్టని పాలకులు !

పల్లె కన్నీరు పెడుతోంది. మంచినీటి కోసం కన్నీరు పెడుతోంది. సాగునీటి కోసం రైతన్న కన్నీరు పెడుతున్నాడు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరించామన్న పెద్దమనుషులు గ్రామాలకు వస్తే..చెరువులు ఎలా ఉన్నాయో కనిపిస్తాయి. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం అంతా బోగస్. ఎక్కడా చెరువుల పునరుద్ధరణ జరగలేదు. జరిగితే ఇవాళ చెరువుల్లో నీటి చుక్కకూడా లేకుండా పోదు. వర్షాలు వెనక్కి పోవడంతో గ్రామాల్లో మంచినీటి సమస్యల తరుముకు వస్తోంది. పట్టణాల్లో ఇప్పుడిప్పుడే మళ్లీ ట్యాంకర్లు తిరుగుతున్నాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వల్ల భూగర్భ జలాలు వట్టి పోయాయి. తాత్కాలిక చర్యలతో ప్రభుత్వాలు పెత్తగా కాలయాపన చేస్తూ వచ్చాయి. ఈ క్రమంలో ఏళ్లుగా గ్రామాలు కునారిల్లుతున్నాయి. కనీస వసతులు లేవు. గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వాలపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. అమరావతి పేరుతో ఏపిలో గ్రామాలను పట్టించు కోవడం లేదు. బలవంతంగా రైతుల నుంచి భూములు లాక్కుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పంటలు వేసుకున్న పొలాలను జెసిబిలతో దున్నుతూ రైతులను వీధుల్లో పడేస్తున్నారు. వారికి గౌరవప్రదమైన పరిహారం కూడా చెల్లించడం లేదు. చంద్రబాబు నిరంకుశ విధానాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. తెలంగాణలో ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుద్ధరణ వంటి వాటికి ఇస్తున్న ప్రాధాన్యం గ్రామాలకు దక్కడం లేదు. దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుద్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంగా వెన్నాడుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది. మొక్కలు నాటడం లేదు. కోతులను తరమడం లేదు. భూగర్భ జలాలను పెంచే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కావు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులను కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయటపడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు బాధ్యులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగమించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాన్ని, విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యాచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యవసాయాధారిత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయి, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాణ అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రోడ్డురవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతుంది. పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... తప్పు లేదు. అందుకు తగ్గట్లుగా గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలిగినపుడే ఇది సాధ్యం అవుతుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయ రంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని స్థానిక వనరులను ఉపయోగించుకుంటే అభివృద్ధికి దోహదపడగలదు.చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఓవైపు రాష్ట్రమంతటా ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అప్పుడప్పుడు ముబ్బులే తప్ప వానలు పడటం లేదు. ఒక్కోరోజు వాతావరణం ఎండాకాలాన్ని తలపిస్తున్నది. పంటలు సాగు చేసేందుకు రైతులు వెనుకాడుతున్న పరిస్థితి కనపడుతోంది. గతేడాది కంటే ప్రస్తుతం రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గనుంది. దేశంలో పంటల సాగుపై ఎల్ నినో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఎల్ నినో తీవ్ర రూపం దాల్చడంతో వానలు కరువవుతున్నాయి. ముబ్బులే తప్ప చినుకు జాడలేదు. ఇప్పటివరకు రాష్ట్రంలో 21శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలుపడలేదు. జూలై సగం నెల గడుస్తున్నా వానలు ముఖం చాటేసాయి. ఈ నెలలోనూ వర్షాలు కురుసకపోవచ్చనే అంచనాలను వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు వేసేందుకు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ఒకవేళ ముందుగానే పంటలు వేస్తే తర్వాత వర్షాలు కురువకపోతే పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉంటుందని రైతులు భయపడుతున్నారు. దీంతో పంటలు సాగు చేసేందుకు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఇదంతా కూడా గ్రామాల్లో వాననీటిని ఒడిసి పట్టలేకపోవడం వల్ల జరిగిన నష్టంగా గుర్తించాలి. ఇప్పటికైనా గ్రామాల్లో తాగు, సాగునీటి ప్రాజెక్టును పునరుద్దరించడం ద్వారా అభివృద్ధికి అడుగులు వేయాలి.

## విద్యార్థుల్లో కులవివక్షను దూరం చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# కేంద్ర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవాల్సి ఉందన్నారు. హైదరాబాద్ కు ఎఐఓ ను తీసుకురావాలి. ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలన్నారు. మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని దాన్ని పూర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు-90 టీఎంసీలకు ఔక్షఅ ఇవ్వాల్సి ఉంది. 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు.గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది. కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిరభ్యంతరంగా చెబుతాం. కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఒప్పుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవని



చేసుకోవాల్సి ఉందన్నారు. మూసీ పునరుజ్జీవానికి సంబంధించి కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ తో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాల్సి ఉంది. డిండి-30 టీఎంసీలకు, పాలమూరు రంగారెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్స్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిలతో భేటీలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపిలతో పాటు బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పిటిషన్‌లో లోపాలున్నాయి

మొదటిపేజీ తరువాయి..

ఏపీ ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వాలని, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. లోపాలు సరిదిద్దే వరకు విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. 15 మంది ప్రతివాదులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. లోపాలు సరిదిద్దాక విచారణలో మిగతా అంశాలు పరిశీలిస్తామని కోర్టు పేర్కొంది. పిటిషన్‌పై విచారణ జరపకుండా నోటీసులివ్వలేమని తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ సందర్భంగా, ఈ పిటిషన్ నిబంధనలకు విరుద్ధంగా లిస్ట్ అయ్యిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒరిజినల్ సూట్ విషయంలో నిబంధనల ప్రకారమే విచారణకు రావాలని స్పష్టం చేసింది.

రిజిస్ట్రీ రూల్స్ ప్రకారం ఇటువంటి ఒరిజినల్ సూట్ పిటిషన్‌ను ముందుగా చాంబర్ జడ్జి ముందు దాఖలు చేయాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రతివాదులకు నోటీసులు ఇవ్వకుండా నేరుగా బెంచ్ ముందుకు విచారణకు రావడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అయితే, అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన వాదననూ సుప్రీంకోర్టు పట్టించుకోలేదు.

### నరహంతకుడు రాజ్‌కుమార్

## ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

ఓ బాలికను వేధించిన వ్యవహారంలో తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఉన్మాదిగా మారి నరమేధం సృష్టించాడు. తొలుత బాలిక తల్లి, నానమ్మలను కత్తిపోట్లతో కడతేర్చాడు. తర్వాత నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బాలికను గొంతుకోసి చంపేశాడు. అనంతరం ఇంటికెళ్లి భార్య, నిద్రిస్తున్న కన్న బిడ్డల గొంతుకోసి కర్కశంగా హతమార్చాడు. మొత్తం అరగంట వ్యవధిలో మూడు ప్రాంతాల్లో ముగ్గురు



మహిళలు, ఓ బాలిక, ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారుల్ని కిరాతకంగా అంతమొందించాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు 14 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. హైదరాబాద్-బెంగళూరు హైవేల్లోని హోటళ్లు, లాడ్జీలు, దాబాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడి కుటుంబసభ్యులు, సన్నిహితులను ప్రశ్నించారు. ఈ క్రమంలో సోమవారం పెంజర్లలో రాజ్‌కుమార్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతికి ముందు రాజ్‌కుమార్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. మృతదేహం పక్కన ఉన్న అతడి మొబైల్ ఫోన్‌లో ఈ వీడియోను గుర్తించినట్లు ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. రాజ్‌కుమార్‌కు బెట్టింగ్ అలవాటు ఉందని.. దీనికోసం 16 సిమ్‌లు వినియోగించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా అప్పుల బాధతో జీవితంపై విరక్తి కలిగిందని.. ఓ అమ్మాయిని నమ్మి చాలా మోసపోయానని సెల్ఫీ వీడియోలో రాజ్‌కుమార్ పేర్కొన్నాడు. 2.26 సెకన్ల నిడివి గల ఈ వీడియోను మీడియా ప్రతినిధులకు సీపీ చూపించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బాలిక సహా ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ కేసు హంతకుడు రాజ్‌కుమార్ మృతదేహం అతని మేనమామ ఊరు కొత్తూరు మండలం పంజర్లలో లభ్యమైనట్లు చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు సమీపంలోని ఓ వెంచర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మృతదేహం రాజ్‌కుమార్‌దేనని డీసీపీ ధ్రువీకరించారు. రాజ్‌కుమార్ పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని డీసీపీ పేర్కొన్నారు. ఘటనాస్థలిలో పాయిజన్ బాటిల్ లభ్యమైందని తెలిపారు. ఆ ఆధారాలను సేకరించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. కాగా, షాబాద్‌లో జరిగిన ఆరుగురి హత్యల ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఈరోజు అతడి మృతదేహం లభ్యమైంది.

సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్‌కు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 12న పోక్సో కేసులో కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో అతడు కోర్టులో చేసిన వాదనలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బెయిల్ విచారణ సందర్భంగా.. తనపై నమోదైన పోక్సో కేసు తప్పుడు కేసు అని రాజ్‌కుమార్ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. బాధిత బాలిక తండ్రి తన వద్ద అప్పు చేశాడని, ఆ డబ్బులు తిరిగి అడిగినందుకే తనపై కేసు పెట్టారని వాదించాడు. ఫిర్యాదు చేసిన రోజు తాను అక్కడే లేనని, ఆ సమయంలో భార్యతో కలిసి ఆస్పత్రికి వెళ్లినట్లు కోర్టులో తెలిపాడు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. మైనర్ బాలికకు సంబంధించిన కేసు నమోదైన తర్వాత రాజ్‌కుమార్ కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయి. ఈ వ్యవహారం తర్వాత అతడి భార్య సరిత విడాకులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఇదే విషయంపై రాజ్‌కుమార్ తీవ్ర ఆగ్రహానికి గురై, పలుమార్లు సరితను చంపేస్తానని బెదిరించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం.. హత్యలకు ముందు రాజ్‌కుమార్ సాధారణంగానే వ్యవహరించినట్లు గుర్తించారు. ఘటనకు కొన్ని గంటల ముందు తన కుమారుడితో కలిసి బయటకు వెళ్లి ఆడించడంతో పాటు హెయిర్ కటింగ్ కూడా చేయించినట్లు సమాచారం. అదే రోజు ఉత్సాహంగా ఇంటికి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఉద్యమకారుల గుర్తింపులో మరో కీలక అంకం

హైదరాబాద్,జులై13(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఏర్పాటైన ఉన్నత స్థాయి 'తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ' సోమవారం రంగారెడ్డి, మహబూబ్ నగర్, మరియు హైదరాబాద్ జిల్లాల క్షేత్రస్థాయి ఉద్యమకారులతో ముఖాముఖి సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. ఉన్నత స్థాయి సమావేశంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మోతె శోభన్ రెడ్డి, ఎస్. రాములు నాయక్ తదితరులు హాజరై, మూడు జిల్లాల నుండి తరలివచ్చిన పోరాటయోధుల సలహాలను మరియు సూచనలను స్వీకరించారు.

సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్వరాష్ట్ర సాధనలో ఈ మూడు జిల్లాల ఉద్యమకారులు అత్యంత కీలకమైన పాత్ర పోషించారని కొనియాడారు. రాజధాని నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో జరిగిన చారిత్రాత్మక ఆందోళనలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ విజయవంతం కావడానికి ఇక్కడి క్షేత్రస్థాయి శ్రేణులే వెన్నుముకగా నిలిచారని ప్యానల్ స్పష్టం చేసింది. ముఖాముఖి సంప్రదింపుల్లో జిల్లాల ప్రతినిధులు, ఉద్యమకారులు తమ ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తును రక్షించాలని కోరుతూ కమిటీ ముందు ఈ క్రింది ప్రధాన సంక్షేమ డిమాండ్లను ఉంచారు. వీటిపై కమిటీ సానుకూలంగా స్పందిస్తూ సమగ్ర నివేదికలో చేర్చుతామని హామీ ఇచ్చింది. ఉద్యమకారుల సంక్షేమ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించడం, భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా ఉద్యమకారుల హక్కులకు శాశ్వత రక్షణ ఉండేలా, ఈ కమిషన్‌ను ఒక చట్టబద్ధమైన సంస్థగా మారుస్తూ చట్టం తీసుకురావాలన్నారు. కమిటీ సభ్యులు



మాట్లాడుతూ.. 'ఇవాళ సభలో ఉద్యమకారులు ప్రతిపాదించిన అంశాలను కచ్చితంగా ముఖ్యమంత్రికి నివేదిస్తాం అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా జరుగుతున్న పూర్తి స్థాయి డిజిటల్ రికార్డింగ్ ఆధారంగా, ఒక్క నిజమైన ఉద్యమకారుడికి కూడా అన్యాయం జరగకుండా ఈ హక్కులను సాధించి తీరుతాం' అని గట్టి భరోసా ఇచ్చారు. జూలై 22 వరకు ఈ ముఖాముఖి షెడ్యూల్ నిరంతరాయంగా కొనసాగుతుందని, ఈ ప్రధాన అంశాలతో కూడిన సమగ్రమైన, చారిత్రాత్మక నివేదికను రేవంత్ రెడ్డి కి సమర్పించి త్వరితగతిన జీవో జారీ అయ్యేలా కమిటీ బాధ్యత తీసుకుంటుందని ముగింపు ప్రసంగంలో స్పష్టం చేశారు.

### ప్రతీకార దాడులకు ఇరాన్

# ఎత్తుగడ

మొదటిపేజీ తరువాయి..

లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతీకార జాబితా బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో లక్ష్యాలపై తాము దాడి చేశామని, వాటిలో క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి డంప్‌లు, కమ్యూనికేషన్ సాధనాలు, చిన్న బోట్ల వంటివి ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అనంతరం గల్ఫ్‌లోని పలు దేశాల్లో సైరన్లు వినిపించాయి. బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఒమన్‌లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తాజాగా ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అగ్రరాజ్యం చేస్తోన్న దాడులతో పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేం దుకు ఇంతకాలంగా జరిగిన దౌత్యచర్చలు నిరుపయోగంగా మారాయని టెహ్రాన్ దుయ్యబట్టింది. అమెరికా వల్లే హర్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి అంతరాయం ఏర్పడిందని ఆరోపించింది.

## ప్రతి ప్రేమ వ్యవహారం పోక్సో కేసేనా?

మొదటిపేజీ తరువాయి..

చట్టం నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక దోపిడీని అరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాన్ని ప్రతి టీనేజ్ ప్రేమ వ్యవహారానికి వర్తింపజేయడం సరైందా అనే ప్రశ్నను కూడా లేవనెత్తింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం- యుక్తవయస్కుల గోప్యత హక్కులకు సంబంధించిన సుమోటో కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అత్యంత సున్నితమైన దశ అని, ఈ వయసులో యువతలో సహజంగానే ఆకర్షణలు, భావోద్వేగాలు, ప్రేమ సంబంధాలు ఏర్పడుతుంటాయని కోర్టు పేర్కొంది.విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు బెంచ్ 'ప్రేమలో ఉన్న ఓ అబ్బాయి, అమ్మాయి కలిసి వెళ్లిపోకుండా ప్రభుత్వం లేదా వ్యవస్థ ఎలా అడ్డుకోగలదు? పిల్లలపై జరిగే లైంగిక దాడులు, దోపిడీని అరికట్టేందుకే పోక్సో చట్టాన్ని తీసుకొచ్చారు. 15 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అనేది సులభంగా ముప్పునకు లేదా ప్రభావానికి లోనయ్యే వయసు. ప్రయోగాలు చేసే సున్నితమైన దశ. అలాంటప్పుడు ప్రతి ప్రేమ వ్యవహారాన్ని పోక్సో కేసుగా ఎలా మారుస్తారు?' అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. 2023లో కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఒక వివాదాస్పద తీర్పులో యువతులు తమ లైంగిక కోరికల్ని నియంత్రించుకోవాలని వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రావడంతో సుప్రీం కోర్టు 2024లో ఆ తీర్పును రద్దు చేసి, యుక్త వయస్కుల గోప్యత హక్కుల అంశంపై సుమోటో కేసు నమోదు చేసింది. ప్రస్తుతం అదే కేసు విచారణ కొనసాగుతోంది.విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ ఈ కేసు నేపథ్యాన్ని వివరించారు. ఒక మైనర్ బాలిక 25 ఏళ్ల వ్యక్తితో స్వచ్ఛందంగా వెళ్లి ప్రస్తుతం అతనితో కలిసి జీవిస్తూ, వారికి ఒక బిడ్డ కూడా ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. పోక్సో చట్టం కారణంగా ఇలాంటి సంబంధాల్లో ఉన్న యువకులు జైలుకు వెళ్లాల్సి వస్తోందని ఆమె వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం '16 నుంచి 18 ఏళ్ల మధ్య యువత ప్రేమలో పడి కలిసి వెళ్లిపోతారు. కుటుంబ పరువును కాపాడుకోవాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. చివరికి కోర్టులు వారిని నిర్దోషులుగా విడుదల చేయాల్సి వస్తోంది' అని వ్యాఖ్యానించింది. 2012లో పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సమ్మతి వయసును 16 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు పెంచారని సుప్రీం కోర్టు గుర్తు చేసింది. అయితే టీనేజీ ప్రేమ సంబంధాలు 2012 తర్వాత మాత్రమే మొదలయ్యాయని చెప్పలేమని, ఇలాంటి ఘటనలు గతంలో కూడా ఉండేవని పేర్కొంది. బాల్య వివాహాలు కూడా గతంలో సాధారణమేనని ధర్మాసనం గుర్తు చేసింది. అయితే చట్టం మారడంతో ఇప్పుడు అలాంటి సంబంధాలు నేర పరిధిలోకి వచ్చాయని వివరించింది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచస్థాయి గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

20లో 18.5 పాయింట్లు లభించాయి. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (శంషాబాద్ విమానాశ్రయం) మరో అంతర్జాతీయ గుర్తింపును సొంతం చేసుకుంది. ఫ్యామిలీలతో ప్రయాణించే వారికి అత్యంత అనుకూలమైన విమానాశ్రయాల జాబితాలో ప్రపంచవ్యాప్తంగా నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ సంస్థ నిర్వహించిన 'హ్యాపియెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ ర్యాంకింగ్స్'లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఈ ఘనతను సాధించింది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారతదేశంలోని 2 విమానాశ్రయాల్లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఒకటిగా నిలవడం విశేషం. ఈ ఏడాది



మే నెలలో నిర్వహించిన సర్వేలో ప్రపంచవ్యాప్తంగా 140కుపైగా విమానాశ్రయాలను ట్రావెల్ సంస్థ పరిశీలించింది. ప్రధానంగా కుటుంబ సభ్యులతో ప్రయాణించే వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను ప్రకటించారు. పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, బేబీ చేంజింగ్ సదుపాయాలు, ఫ్యామిలీ సెక్యూరిటీ లేన్లు, స్ట్రోలర్ సేవలు, విశ్రాంతి ప్రాంతాలు, ఉచిత వై ఫై, ప్రయాణికుల భద్రత, విమానాశ్రయ విస్తీర్ణం, గూగుల్ సమీక్షలు, ప్రత్యేక అవసరాలున్న ప్రయాణికులకు అందిస్తున్న సేవలు వంటి మొత్తం 9 ప్రమాణాల ఆధారంగా ప్రతీ ఎయిర్‌పోర్టును అంచనా వేశారు.

ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్-2025' పరిధిలోకి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుని తీసుకొచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అధికారిక గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో భోగాపురం నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాల రాకపోకలకు చట్టపరమైన మార్గం సుగమమైంది. కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల ప్రకారం కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ గుర్తింపుతో విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల ప్రవేశ, నిష్క్రమణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను అధికారికంగా నిర్వహించే అవకాశం కలిగింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత విదేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభం కానున్నాయి. అలాగే పర్యాటకం, ఐటీ, పారిశ్రామిక రంగాలతో పాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లోనూ ఈ నిర్ణయం కీలక పాత్ర పోషించనుందని అధికారులు భావిస్తున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ప్రధాన కేంద్రంగా మారనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ఆ ప్రాంత అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది. విమానాశ్రయం ప్రారంభమైన తర్వాత అంతర్జాతీయ కనెక్టివిటీ పెరగడంతో పాటు వాణిజ్య, ఉపాధి అవకాశాలూ గణనీయంగా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, తాజా ఉత్తర్వులు హోంశాఖ అదనపు కార్యదర్శి నితేశ్ కుమార్ వ్యాస్ పేరిట జారీ అయ్యాయి.

## పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేసిన డిసిసి ఉపాధ్యక్షులు రాజురా సత్యం




**ఖానాపూర్ జూలై 13(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో (ఆల్బెశీడజోల్) నులిపురుగుల మాత్రాలను నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం సోమవారం వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అనారోగ్య సమస్యలకు గురికాకుండా ముందు ముందు జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసింది అన్నారు దీన్ని ప్రతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అన్ని పాఠశాలలో నులిపురుగు మందులు వేసుకోవాలన్నారు. పాఠశాలలో వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని పాఠశా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం**




**ఖానాపూర్ జూలై 13(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ప్రజలు తమ సమస్యల కోసం సమర్పించిన ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎల్లాపూర్ హైస్కూల్ విద్యార్థులకు నులి పురుగుల మందుల పంపిణీ

**– సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి**



**ఖానాపూర్ జూలై 13 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ హైస్కూల్లో విద్యార్థులకు నోళి పురుగుల మందును సర్పంచ్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు భవిష్యత్తులో పిల్లలకు అనారోగ్యంతో సోకకుండా ఈ మాత్రలు వేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసురి రమాదేవి ఏఎన్ఎం గంగమణి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలి

**ఎంఎల్సీ ఎం.కోదండరాంకు వినతిపత్రం అందజేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం**



**మంచిర్యాల, 13,జూలై (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కూడా తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి ప్రభుత్వం ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి హాజరైన తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ ఎం. కోదండరాంకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు 38 రోజుల పాటు సకల జనుల సమ్మెలో పాల్గొని తమ వేతనాలను కూడా త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులను అధికారికంగా తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని ప్రయోజనాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.50 వేల పెన్షన్, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు, ఆర్టీసీ బస్సులు, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్య, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు తదితర సంక్షేమ పథకాలను సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా వర్తింపజేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోదండరాంను విజ్ఞప్తి చేశారు. అలాగే సకల జనుల సమ్మెలో పాల్గొన్న కొంతమంది కార్మికులకు మాత్రమే అప్పటి ప్రభుత్వం ప్రత్యేక సెలవులుగా పరిగణించి వేతనాలు చెల్లించిందని, వేలాది మంది కార్మికులు తమ వద్ద ఉన్న సిక్ లీవ్లను వినియోగించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. సిక్ లీవ్లతో సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు కూడా ప్రత్యేక సెలవులుగా గుర్తించి బకాయి వేతనాలు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో చర్చించి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, నాయకులు ఎం. అంజయ్య, దేవులపల్లి రామస్వామి, మేడ రాజలింగు, రాజు, టీ. జనార్దన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్తగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి





**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలు**

**ఖానాపూర్ జూలై 13(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కొరకు ముందస్తు చర్యగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నూలు పురుగు మాత్రలు నిర్మల్ జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నిర్మల్ అర్బన్ మండలం సోఫీనగర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రల వల్ల నులిపురుగులు నశించి, రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం విధిగా మాత్రలను తీసుకోవాలని అన్నారు. విద్యార్థులంతా ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు. వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీఈవో భోజన్న, ఇమ్యూనైజేషన్ అధికారి నయనా రెడ్డి, అధికారులు రవీందర్, ప్రిన్సిపల్స్ డానియల్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కార్యాలయంలో మౌలిక వసతుల కొరత



**మంచిర్యాలరూరల్ జులై13(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల్ నగర కార్పొరేషన్ కార్యాలయంలో మౌలిక వసతుల లేమితో ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, మేయర్,ఇతర అధికారులకు వినతిపత్రాలు సమర్పించేందుకు ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వస్తుంటారు. అధికారులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన సౌకర్యాలు కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.కార్పొరేషన్ కార్యాలయంలో కేవలం ఒకే ఒక్క మూత్రశాల, మరుగుదొడ్డి మాత్రమే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు మరింత అసౌకర్యానికి గురవుతున్నారని వాపోతున్నారు. సాధారణంగా ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రభుత్వ కార్యాలయాల్లో తగిన సంఖ్యలో మరుగుదొడ్లు,మూత్రశాలలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, ఆదిశగా చర్యలు తీసుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ ఫిల్టర్ కూడా నిర్లక్ష్యానికి గురైనట్లు కనిపిస్తోంది. ఫిల్టర్పై పాకురులు పేరు కుపోవడంతో ప్రజలు తాగునీరు ఉపయోగిం చేందుకు వెనకడుగు వేస్తున్నారు. త్రాగునీరు సదుపాయం సరిగా లేకపోవడం మరింత ఇబ్బం దికరంగా మారిందని ప్రజలు అగ్రహిస్తున్నారు. పురపాలక సంఘం నుంచి కార్పొరేషన్గా అప్గ్రేడ్ అయిన తర్వాత కూడా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.వెంటనే అదనపు మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించడంతో పాటు పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కార్పొరేషన్ కమిషనర్ను కోరుతున్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలపై త్వరలో సానుకూల నిర్ణయం

- యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు
- కృతజ్ఞతలు తెలిపిన అధికార సంఘం నాయకులు





**మంచిర్యాల, 13, జూలై (ప్రజాజ్యోతి) :** సింగరేణి కాలరీస్ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 2,200 మంది అధికారుల సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని సోమవారం ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల్లో అమలులో ఉన్న విధంగా అధికారుల వేతన సవరణ, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పీఆర్పీ) అమలుకు సంబంధించిన అధికార సంఘం విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.


ఇటీవల తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్కు మైనింగ్ లీజు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేలా యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన భట్టి విక్రమార్క సోమవారం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రుతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన ఇంధన భద్రతను కల్పించడంలో సింగరేణి అధికారులు, కార్మికులు విశేష కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల ప్రధాన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్తులో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని, అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా అధికార సంఘం నాయకులు కూడా కృషి చేయాలని సూచించారు.ఉప ముఖ్యమంత్రికి అధికార సంఘం ప్రత్యేక ధన్యవాదాలు

సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త బొగ్గు బ్లాక్ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల తమ సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సానుకూలంగా స్పందించి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని, సంస్థ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# మంచిర్యాలలో భారీ సెర్చ్ ఆపరేషన్..

**రూ.20 వేల అక్రమ మద్యం, 166 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**మంచిర్యాల, 13, జూలై (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్లో నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో మంచిర్యాల పట్టణ పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంతో పాటు భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా పర్యవేక్షించారు. యువతను మత్తుకు బానిసలుగా మారుస్తూ ఇళ్లలో రహస్యంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో అర్ధరాత్రి సుమారు 300 మంది ప్రత్యేక పోలీసు సిబ్బందితో ఎన్టీఆర్ నగర్ కాలనీని పూర్తిగా చుట్టుముట్టి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.20 వేల విలువైన అక్రమ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సరైన పత్రాలు లేని 166 ద్విచక్ర వాహనాలు, ఐదు ఆటోలు, ఒక తల్వార్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రోడ్లపై పుట్టినరోజు వేడుకల పేరుతో కేక్ కట్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన 10 మంది యువకులకు, మరో 10 మంది పాత నేరస్తులకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి భవిష్యత్తులో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ఎన్టీఆర్ నగర్ ప్రజలు మహానాయకుడు ఎన్టీఆర్ పేరుకు తగిన విధంగా మంచి వ్యక్తిత్వం, మంచి ప్రవర్తనతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రతి వ్యక్తి నిజాయితీగా జీవిస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని, మంచి పేరు సంపాదించుకోవడమే జీవిత లక్ష్యంగా ఉండాలని సూచించారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం పోలీసుల బాధ్యత అని, అదే విధంగా ప్రతి పౌరుడు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. యువతే దేశ భవిష్యత్తని పేర్కొంటూ రోడ్లపై అసాంఘికంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అయితే యువతను శిక్షించడం కంటే వారిని సరైన మార్గంలో నడిపించడమే పోలీసు శాఖ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అనేక ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, యువత లక్ష్యంతో కృషి చేస్తే మంచి భవిష్యత్తు సాధించవచ్చని పేర్కొన్నారు. అవసరమైతే పోలీసు శాఖ తరపున మార్గదర్శకత్వం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి తమ అనుభవాన్ని యువతతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తున్నామని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ నగర్ ప్రశాంతమైన, ఆదర్శవంతమైన ప్రాంతంగా నిలవాలని, ఈ ప్రాంతం నుంచి భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, అలాగే గూగుల్, ఆపిల్ వంటి ప్రముఖ సంస్థల్లో పనిచేసే యువత ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జోన్ డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్రావు, ఇతర ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## కుమారిలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ' మాత్రల పంపిణీ




**నేరడిగొండ, జులై 13 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో విద్యార్థులకు నూలి పురుగు (నట్టల) నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడిపు రవి, పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాత్రలను వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రాణి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి, రక్తహీనత బారిన పడకుండా ఉండటానికి ఈ నట్టల నివారణ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటి వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూ దన్ రెడ్డి, గంగాధర్, ఉపాధ్యాయులు ఠాకూర్ గంగా సింగ్, వెంకటరమణ, వార్డు సభ్యులు జి.సంతోష్, జే.ఆకాష్, టి.లలిత, ఏ.విజయలక్ష్మి, ఎన్.రవి, సంబు, ఆశా కార్యకర్తలు భూతి, పుష్పలత మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట(కె)లో ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం



**సోనాల, జూలై 13 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలంలోని కోట( కె )గ్రామం లో పాఠశాల మరియు అంగన్వాడీ విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులు ఆల్బెండజోల్ మాత్రలను హెల్త్ సూపర్వైజర్ ఉత్తమ్ మరియు సర్పంచ్ పూజతో కలిసి గుడాల అనీష్ పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులు మరియు నీటి కలుషితాలు ఎక్కువ ఉండడం వలన సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం చిన్నారుల్లో ఎక్కువుంటుందనీ పాఠశాల మరియు గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజ సంగ్రామ్,సెక్రటరీ విజయ్, హెల్త్ సూపర్వైజర్ రాథోడ్ ఉత్తమ్, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, ఏఎన్ఎం జమున ,ఆశా కార్యకర్త బాలబాయి, ప్రధానోపాధ్యాయులు శంకర్, పరుశురాం,బాలాజీ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశైవాక్ష యోగం' శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**నేరడిగొండ, జూలై 13 (ప్రజాజ్యోతి) :** వందేళ్లకోసారి అత్యంత అరుదుగా వచ్చే 'మహాశైవాక్ష యోగం' పురస్కరించుకుని సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. రైతాంగం పాడిపంటలతో విలసిల్లాలి: ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత సీజన్లో ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతుల పాడిపంటలు పచ్చగా విలసిల్లాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ పరమశివుడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డిలతో పాటు ప్రముఖ నాయకులు సుజీల్, బాబులాల్, ఎలుక రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోదావరి తీరంలో పరిశుభ్రత కరువు



**మంచిర్యాలరూరల్ జులై13(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్డులో గోదావరి నదీతీరాన భక్తుల కోసం ఏర్పాటు చేసిన పుణ్యస్నానాల నల్లాల వద్ద పరిశుభ్రత లోపించింది. భక్తులు ఉదయం,సాయంత్రం పెద్ద సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించే ఈ ప్రాంతంలో చెత్తచెదారం, పాకురు పేరుకుపోవడంతో అసౌకర్య పరిస్థితులు నెలకొ న్నాయి. దుర్వాసనతో పాటు జారిపడే ప్రమాదం కూడా ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుణ్యస్నా నాల అనంతరం భక్తులు వెళ్లే మార్గాల్లో కూడా చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోందని, వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ సానిటేషన్ విభాగం స్పందించి చెత్తచెదారాన్ని తొలగించి, పాకురును శుభ్రపరిచి, నిత్య పరిశుభ్రత చర్యలు చేపట్టాలని భక్తులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ వద్దు.. వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూలై 13 (ప్రజాజ్యోతి): ప్రజావాణిలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారునికి తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. పరిష్కారం కాని అంశాలను తమ వద్ద నిల్వ చేయకుండా సంబంధిత శాఖలకు లేదా ఉన్నతాధికారులకు వెంటనే పంపించాలని స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు



కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులో పరిష్కరించి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. తమ శాఖ పరిధిలోకి రాని ఫిర్యాదులను సంబంధిత శాఖలకు లేఖతో పంపించాలని, నిబంధనల ప్రకారం పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో ఆ విషయాన్ని ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సీఎం, జిల్లా మంత్రి కార్యాలయాల నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులకు సైతం అత్యంత ప్రాధాన్యంతో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 60 దరఖాస్తులు, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 9 దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు శ్రావ్య, రజనీకాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ నిషేధం.. రియల్ ఎస్టేట్‌కు గట్టి దెబ్బ

- జీవనాధారం కోల్పోతున్న రియాల్టర్లు, మధ్యవర్తులు.. జి.ఓను వెంటనే ఉపసంహరించుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ డిమాండ్

వనపర్తి, జూలై 13 (ప్రజాజ్యోతి): పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌పై ప్రభుత్వం విధించిన నిషేధంతో ఇప్పటికే సంక్షోభంలో ఉన్న రియల్ ఎస్టేట్ రంగం మరింత కుదేలవుతుందని బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ విమర్శించారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ ఆధారంగా పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మధ్యవర్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి పాత వెంచర్ ప్లాట్లను రిజిస్ట్రేషన్



చేసుకునే అవకాశం కల్పించడంతో రంగం కొంత మేర పుంజుకుందని, ప్రస్తుతం ఆ వెసులుబాటును నిలిపివేయడం వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వ్యాపారులు, బ్రోకర్లు, ఏజెంట్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూముల కొనుగోలు–అమ్మకాలు పూర్తిగా మందగించడంతో మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడిందని తెలిపారు. భూములు అమ్ముడుపోక అప్పులు తీర్చలేని పరిస్థితులు ఏర్పడటంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత జి.ఓ ను ఉపసంహరించుకుని పాత వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వాలని, రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గంధం పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే విద్యాభివృద్ధికి పునాది:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

గద్వాల జూలై 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు చదువులో రాణించగలరని,ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు మంచి ఆరోగ్యం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రణాళికాబద్ధంగా చదివి పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.నులిపురుగుల





నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో పాటు ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పోషకాహార లోపాలను నివారించవచ్చని,ఐరన్–ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తహీనతను తగ్గించవచ్చని చెప్పారు. నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు సురక్షితమైనవని,వాటిని తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం పలువురు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సంధ్య కిరణ్మయి,పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మఖ్తల్ అభివృద్ధికి మరో చారిత్రాత్మక అడుగు

-రూ.237 కోట్లతో మఖ్తల్ –నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన

-మారుమూల గ్రామాల ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 13 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, మఖ్తల్ నియోజకవర్గాన్ని గత పాలకులు అభివృద్ధిలో వెనకపడేశారన్న మాటకు మఖ్తల్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిని చూస్తేనే తెలుస్తోందని రాష్ట్ర రోడ్లు





భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రూ.237 కోట్లతో నిర్మాణం కాబోతున్న మఖ్తల్ –నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఊట్కూర్ మండలం తిప్రాస్ పల్లి గ్రామం నుండి కాచువార్ టోల్గేట్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి మఖ్తల్ నియోజకవర్గంలో హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికు రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య,యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్,జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు ప్రజాప్రతినిధులు కలిసి రూ.237 కోట్లతో నిర్మించనున్న మక్తల్–నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన చేసి,హ్యామ్ రోడ్ల పైలాన్‌ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో ఈ రోజు ప్రారంభమైన రోడ్ల నిర్మాణ పనులు చారిత్రాత్మకమైనవని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలనే ప్రాధాన్యంగా తీసుకొని ఈ భారీ రహదారి ప్రాజెక్టులను మంజూరు చేసిందని తెలిపారు. మఖ్తల్ నుంచి నారాయణపేట వరకు రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా అగ్నిపరీక్షగా మారిందన్నారు. దాదాపు పది మంది జిల్లా పాలన అధికారులు, పలువురు ఎమ్మెల్యేలు మారినా ఈ రోడ్డు మంజూరు కాలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పిందని, కానీ నాణ్యమైన రహదారుల నిర్మాణంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పదేళ్ల పాటు మాటలు, ప్రచార ఆర్భాటాలు, రంగురంగుల హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నిర్మించిన రహదారులు కూడా నాసిరకంగా ఉండటంతో వందలాది గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల రవాణా కష్టాలు తొలగించాలనే సంకల్పంతో రూ.237 కోట్లతో మఖ్తల్–నారాయణపేట నాలుగు లైన్ల రహదారిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గానికి ఏ అభివృద్ధి పని కోరినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు వెంటనే సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని, ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన మఖ్తల్ నియోజక వర్గం ఇప్పుడు అభివృద్ధి బాటలో దూసుకుపోతోందని, ప్రజలు స్వేచ్ఛగా, గౌరవంగా జీవించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. మక్తల్ అభివృద్ధి ప్రయాణానికి ప్రజల ఆశీర్వాదం,స కారం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో రూ.573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశాం, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి కాక ముందు నుంచే ప్రతి సమావేశంలో మఖ్తల్–నారాయణపేట రహదారి గురించి ప్రస్తావిస్తూ, ఈ రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని నిరంతరం కోరేవారని, ఆ విజ్ఞప్తికి అనుగుణంగానే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. గతంలో తాను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిగా ఉన్నానని, ఇక్కడి రహదారుల పరిస్థితిపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందనీ, గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్, రవాణా, ఆర్అండ్‌బీ శాఖల్లో చేపట్టిన పనులకు సుమారు రూ.40 వేల కోట్ల బకాయిలు మిగిల్చడంతో పాటు రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం రాష్ట్రంపై మోపారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రోడ్లను సరిగా అభివృద్ధి చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, మరి ముఖ్యంగా మఖ్తల్ నియోజకవర్గాన్ని గత పాలకులు అభివృద్ధిలో వెనకపడేశారన్న మాటకు మఖ్తల్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిని చూస్తేనే తెలుస్తోందని ఆయన విమర్శించారు. ఈ రోజు శంకుస్థాపన చేసిన మఖ్తల్–నారాయణపేట రహదారిని 12 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి, ప్రజలు కేవలం 20 నిమిషాల్లో నారాయణపేటకు చేరుకునేలా నిర్మిస్తామని తెలిపారు. రహదారి విస్తరణకు ప్రజలు సహకరించి అవసరమైన భూమిని ఇవ్వాలని, భూములు ఇచ్చే వారికి ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందనీ, రహదారి నిర్మాణం విషయంలో అవసరమైన పరిపాలన అనుమతులన్నింటినీ తొందరగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ను మంత్రి ఆదేశించారు. మంచి రహదారులు ఉంటేనే పరిశ్రమలు వస్తాయనీ, వ్యాపారాలు పెరుగుతాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అభివృద్ధికి నాణ్యమైన రోడ్లే పునాది అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలం నాటి బిల్లుల కోసం ఇప్పటికీ కాంట్రాక్టర్లు తిరుగుతున్నా, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, అన్నింటికి కలిపి ఏడాదికి 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, తమ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని చెప్పారు. తాము ప్రచారం కంటే పనులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఒక్క ప్యాకేజీలో రూ.547 కోట్లు అందులో 4 లైన్ల రోడ్డు నిర్మాణం అంటే ఆషామాషీ కాదు అని అన్నారు. రోడ్డు వ్యవస్థ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి పట్టుదల, ఏమన్నా చేయాలన్న తపన ఉన్న నాయకుడు అని కొనియాడారు. సాగునీటి పరంగా మక్తల్ మంచి పురోగతి సాధిస్తుందని, వచ్చే ఎన్నికల నాటికి సాగునీటి వనరులు ఇక్కడ గణనీయంగా పెరుగుతాయని జూపల్లి తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే 30వేల కోట్ల తో ఇందిరమ్మ ఇండ్లను నిర్మింప చేస్తున్నామన్నారు. ఇటీవల రోజు 1000 కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రతీ నియోజక వర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మింప చేస్తున్నామని మంత్రి తెలిపారు. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజక వర్గ రూపురేఖలు మారుతాయని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మార్కెట్ చైర్మన్ లు రాధా లక్మారెడ్డి,సదా శివా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్ అండ్ బీ సీ ఈ వెంకటేశ్వర్ రావు, ఎస్.ఈ రాజేందర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో 15న సీఎం పర్యటన.. లోపాలకు నో ఛాన్స్!

- ప్రతి ఏర్పాటూ పకడ్బందీగా పూర్తి చేయాలి

- విద్యార్థులతో సీఎం ముఖాముఖి విజయవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జూలై 13 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై 15న కొత్తకోటలో చేపట్టనున్న పర్యటనను ప్రతిష్ఠాత్మ



కంగా తీసుకుని, ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవంతో పాటు విద్యార్థులతో ముఖ్యమంత్రి నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమం జిల్లాకు ప్రతిష్ఠాత్మకమని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం జరిగే ప్రాంగణంలో బారికేడ్లు, వేదిక, సౌండ్ సిస్టమ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించే నేపథ్యంలో 9, 10వ తరగతి విద్యార్థులకు కూర్చునే ఏర్పాట్లు, కార్పెట్లు, తరగతి గదుల్లో ఫర్నిచర్, తాగునీరు, అల్పాహారం తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థుల రాకపోకలు, నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కార్యక్రమం ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ రూట్, హెలిప్యాడ్ భద్రతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లు, బారికేడ్ల ఏర్పాటుపై ఆర్అండ్‌బీ అధికారులకు తగు సూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య, ఆర్అండ్‌బీ అధికారి దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్, విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.v

## సంక్షేమం-అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

జోగులాంబ గద్వాల జిల్లాలో రూ.339 కోట్ల హామ్ రోడ్లకు శంకుస్థాపన

గద్వాల జూలై 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): సంక్షేమం,అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందని రహదారులు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న వివిధ రహదారుల విస్తరణ, మరమ్మత్తుల పనులకు రూ.339.39 కోట్ల వ్యయంతో హామ్ (హైబ్రిడ్ అన్యుటీ మోడల్) పద్ధతిలో చేపట్టనున్న రోడ్ల నిర్మాణాలకు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి దేశంలోనే ఎక్కడా లేనంత స్థాయిలో నిధులు కేటాయించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు.కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు 3.18 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.గృహజ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.మహిళలకు పెట్రోల్ బంకుల నిర్వహణ,బస్సుల కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం తోడ్పడుతోందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళా సంఘాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి రూ.25 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం గర్వకారణమన్నారు.గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచడం ద్వారా కరువు పరిస్థితుల్లోనూ తాగునీరు,సాగునీటికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందుతుందని చెప్పారు.గట్టు ఎత్తిపోతల పథకాన్ని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రతి కుటుంబం తమ పిల్లలకు మెరుగైన విద్య అందించి ఉన్నత స్థాయికి చేర్చాలని,మహిళా,రైతు,యువజన సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లాలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు.గతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గద్వాల నియోజకవర్గంలో పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి రూ.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని గుర్తుచేశారు.నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు జిల్లాలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.గద్వాల నియోజకవర్గానికి పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారని తెలిపారు.అంతకుముందు ధరూర్‌కు చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్,గొర్రెలు–మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత,వాల్మీకి బోయ కార్పొరేషన్





చైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగ రావు,ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,డీఈ భాస్కర్,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి: టీడబ్ల్యూజేఎఫ్

వనపర్తి, జూలై 13 (ప్రజాజ్యోతి): జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. ఖీమ్యా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జూటూరు రాము మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందించాలని, రద్దైన రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని




కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అక్రిడిటేషన్ కమిటీల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారనీ తెలిపారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై రాజీ వద్దు.. నులిపురుగుల నివారణతోనే పిల్లల ఆరోగ్యానికి భరోసా

- జిల్లావ్యాప్తంగా నులిపురుగుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

వనపర్తి, జూలై 13 (ప్రజాజ్యోతి): జిల్లాలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఆల్బెండాజోల్ మాత్రలు అందించి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వంద శాతం లక్ష్య సాధనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలను



ప్రారంభించిన కలెక్టర్, నులిపురుగుల నివారణతో పిల్లల్లో పోషకాహార లోపం తగ్గి శారీరక, మానసిక వికాసం మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా కుటుంబ నియంత్రణ, తల్లి–శిశు ఆరోగ్యం, ప్రజనన ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించడం అత్యవసరమని చెప్పారు. ఆరోగ్యవంతమైన కుటుంబాలే అభివృద్ధి చెందిన సమాజానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థికి ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబ సంక్షేమ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ఎనగందుల పుష్పలీల పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి జులై 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కొండాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఎన గందుల మురళి సతీమణి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా సోమవారం ఆమె నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. విషాదాన్ని తట్టుకునే మనో ధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ఈ పరామర్శలో ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మెరుపోజు బిక్షపతి ఇటీవల ప్రమాదంలో గాయపడి, చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి. అలాగే గ్రామంలో మామిడాల నరసయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స తీసుకుంటుండగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి 3,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, తాటికాయల కేతమ్మ, మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, బొమ్మినేని సురేందర్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, చిర్ర బిక్షపతి, మెరుపోజు సునీల్, పెందోటా శివ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

### చేసిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు

- అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం
- అన్నదాతల ఆర్థికముగా అభివృద్ధి సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- రైతు భరోసా అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**రాయపర్తి జులై 13 ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, పెరికేడు గ్రామంలో సోమవారం రైతుల సంబరాలు అంబరన్నంటాయి. అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా..ప్రజా ప్రభుత్వం వానకాలం పెట్టుబడి సహాయండరైతు భరోసా నిధులు విడుదల చేసిన శుభ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞత తెలిపిన కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలోవర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య,వివిధ గ్రామాల సర్పంచులు,మండల ముఖ్య నాయకులు,రైతు సంఘాల నేతలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా అన్నదాతలకి ఎకరానికి 12,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు.ప్రజా ప్రభుత్వం మాత్రమే రైతు భవిష్యత్తును మార్చగలదని,వ్యవసాయాన్నికీ అండగా నిలుస్తూ వానకాలం పెట్టుబడి సహాయం అందించిన ప్రభుత్వానికీ కృతజ్ఞతగా సీఎం రేవంత్ రేడ్డి స్థానిక ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి చిత్రపటాలకి పాలభిషేకం చేసినట్టు తెలిపారు,ఈ పంటకు కూడా సన్న బియ్యం వరికి రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు, అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధి ద్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## జమాల్‌పురం టిటిడబ్ల్యూయూజేఆర్‌సీలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

**603 మంది విద్యార్థుల్లో 451 మందికి ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ**







**పర్వతగిరి, జూలై 13 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని జమాల్‌పురం టిటిడబ్ల్యూయూజేఆర్‌సీ లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల్లో పేగు నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక,మానసిక ఎదుగుదలలో జాప్యం వంటి ఆరోగ్య సమస్యలను నివారించే లక్ష్యంతో ఆల్బెండాజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వైద్యాధికారి డాక్టర్ యశస్విని, ఏఎన్ఎం శ్రీలత, ఆశా కార్యకర్త రాధిక, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు.

నులిపురుగుల నివారణతో పిల్లల్లో పోషకాహార శోషణ మెరుగుపడి, ఆరోగ్యవంతమైన ఎదుగుదల సాధ్యమవుతుందని వైద్య సిబ్బంది విద్యార్థులకు వివరించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు చిన్నగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

పాఠశాలలో మొత్తం 603 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 451 మంది విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు అందించినట్లు పీహెచ్‌సీ ఆరోగ్య హెచ్‌ఈఓ మూసా మహ్మద్ తెలిపారు. మిగిలిన విద్యార్థులకు కూడా త్వరలో మాత్రలు అందజేసి శాతం వంద లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాఠశాల యాజమాన్యం, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

## రాయపర్తిలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**- నులి పురుగుల వలన రక్తహీనత, పోషకాహార లోపం, విద్యార్థుల్లో శారీరక మానసిక ఎదుగుదల లేకపోవడం ఏర్పడతాయి - గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి**





**రాయపర్తి జులై 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, యుపిఎస్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజల్ మాత్రలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలోని పాఠశాలలు ,అంగన్వాడీ కేంద్రాలలో19 సంవత్సరాల లోపు ఉన్న వారి కి ఆల్బెండజలు మాత్రలు పంపిణీ చేశారు. రాయపర్తి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి హాజరై నులిపురుగుల నివారణ మాత్రలను అల్బెండజోల్ పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ సున్నా నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థులు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని ఆమె అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజలు మాత్రలు వేయించాలని కోరారు. అనంతరం పిహెచ్సి డాక్టర్ అరుణ్ చంద్ర మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి 19 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు కూడా విధిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కోరారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు, సిపిఎస్ విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను వేయడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో 19 సంవత్సరాల లోపు ఉన్న వారు నివారణ మాత్రలు వేసుకోకపోయినట్లయితే శారీరక మానసిక ఇబ్బందులు పోషకాహార లోపం ఏర్పడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు తమ తోటి విద్యార్థులకు కూడా వేయించాలని కోరారు.

నులిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి రవీందర్ హెచ్ ఇ ఓ , జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, యుపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు కమలా గ్రేస్, హెల్త్ అసిస్టెంట్ శ్యాంసుందర్, ఏఎన్ఎంలు జయలత, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు కళ్యాణి ,విష్ణు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే రైతాంగ సమస్యలు పరిష్కారం

- దేవాదుల ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలి.
- జూలై 15, 16 తేదీలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట నిరసనలను జయప్రదం చేయండి.
- బచ్చన్న పేట మండల కేంద్రంలో రైతాంగ నిరసన పోస్టర్ ఆవిష్కరణ.
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్.



**బచ్చన్న పేట, జూలై 13 (ప్రజా జ్యోతి) :** దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను తక్షణమే నింపి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ సాధన కోసం జూలై 15, 16 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రైతాంగ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బచ్చన్న పేట మండల కేంద్రంలో నిరసన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి మండల అధ్యక్షుడు ఎడబోయిన రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ, ఒకప్పుడు జనగామ ప్రాంతం తీవ్ర కరువు ప్రాంతంగా ఉండేదని, రైతాంగ పోరాటాల ఫలితంగానే దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం గోదావరి జలాలను దేవాదుల ద్వారా లిఫ్టింగ్ చేసి ఈ ప్రాంతానికి అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఒకవైపు విలువైన గోదావరి జలాలు సముద్రంలో కలుస్తుండగా, మరోవైపు జనగామ జిల్లాలో రైతులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.జిల్లాలోని చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు లేక భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని, బోరు బావులు ఎండిపోవడంతో వరి, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలు కూడా ఎండిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సాగు లక్ష్యాలకు విరుద్ధంగా సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను సూచిస్తున్నప్పటికీ వాటికి కూడా కనీస నీటి అవసరం ఉంటుందన్నారు. అందువల్ల ప్రభుత్వం ఆలస్యం చేయకుండా దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపి సాగునీటితో పాటు తాగునీటిని కూడా అందించాలని డిమాండ్ చేశారు.జూలై 15, 16 తేదీలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట జరిగే నిరసన కార్యక్రమాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు బోడపట్ల బాలరాజు, ఉప్పల గాలయ్య , గజ్వేల్లి రమేష్ చొక్కాం సులోచన తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, డ్రగ్స్,గంజాయి, మూఢనమ్మకాలపై విద్యార్థులకు పోలీస్ కళాజాత ద్వారా అవగాహన

**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, కొండూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ గంజాయి, మూఢ నమ్మకాలు, భానామతి, గ్రామాలలో ఆ సాం ఘిక కార్యకలాపాలు గురించి పోలీస్ కళా జాతర అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇమ్మడిశెట్టి, నాగమణి ఏఎస్ఐ, విల్లం వెంకన్న, రత్నాకర్,, పూల్ సింగ్, స్లివెన్, చిరంజీవి, విక్రమ్, నారాయణ, మరియు రాయపర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయొద్దని ఈ సందర్భంగా కళాజాత ద్వారా అవగాహన కల్పించారు.




## ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎన్యూమరేషన్ ఫార్ముల పరిశీలన చేసిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి జులై 13 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం 'పెరికేడ్'గ్రామంలో (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) కార్యక్రమంల కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓతో కలిసి ఎన్యూమరేషన్ ఫార్ముల నింపే ప్రక్రియలో భాగస్వామ్యం అయి ఓటర్ లకు అవగాహనా కల్పించిన ....గ్రామ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరాస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు కృష్ణ రావు, భాషబోయిన సుధాకర్, ఎండీ అంజాద్ పాషాబూత్ కన్వినర్‌లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన ఓటరు తమవివరాలను సక్రమంగా నమోదు చేసుకొని, అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫార్మును పూర్తి చేసి బీఎల్ఓకు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పర్వతగిరి ఎంపీపీఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం



**పర్వతగిరి, జులై 13 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజు, హెల్త్ సూపర్వైజర్ వసంత, ఏఎన్ఎం,ఆశలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు పంపిణీ చేసి వాటి వల్ల నులిపురుగులు నివారించబడటంతో పాటు రక్తహీనత తగ్గి విద్యార్థుల ఆరోగ్యం, చదువులో పురోగతి మెరుగుపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిని, రామస్వామి, నవీన్ కుమార్, కిషన్ పాల్గొన్నారు.

## ఎనుగల్లులో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ



**పర్వతగిరి, జులై 13 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం ఎనుగల్లు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి పాల్గొన్నారు. ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా పార్టీ బీఎల్ఏలు, గ్రామ అధ్యక్షులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాపాడాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోట్ల మహేందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, భిక్షపతి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారముల పరిశీలన చేసిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి జులై 13 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం 'పెరికేడ్'గ్రామంలో (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) కార్యక్రమంల కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓతో కలిసి ఎన్యూమరేషన్ ఫార్ముల నింపే ప్రక్రియ లో భాగస్వామ్యం అయి ఓటర్ లకు అవగాహనా కల్పించిన ....గ్రామ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరాస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు కృష్ణ రావు, భాషబోయిన సుధాకర్, ఎండీ అంజాద్ పాషాబూత్ కన్వినర్ లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన ఓటరు తమవివరాలను సక్రమంగా నమోదు చేసుకొని, అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫార్మును పూర్తి చేసి బీఎల్ఓకు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పర్వతగిరిలో ఎస్ఐఆర్ డేటా డిజిటలైజేషన్ పరిశీలించిన ఎంపీడీవో



**పర్వతగిరి, జులై 13 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ డేటా డిజిటలైజేషన్ ప్రక్రియను ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా డేటా నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే డిజిటలైజేషన్‌లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఓటరు వివరాల డేటా సేకరణ, నమోదు ప్రక్రియలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హరిత, పంచాయతీ కార్యదర్శి రఘు, జీపీఓ స్నేహలత, బూత్ లెవెల్ అధికారులు మెడిశెట్టి కరుణాకర్, నాదారపు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు శ్రీకారం విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రల పంపిణీ

నాగారం జులై 13 ప్రజా జ్యోతి:
నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వైద్య అధికారి వై.నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను ఉప సర్పంచ్ వంగూరి అంజి యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది.అనంతరం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత



పాటించాల సూచించారు. నులిపురుగుల వలన పిల్లలలో రక్తహీనత లోపిస్తుందని ఆహారం తీసుకోవడం క్రమక్రమంగా తగ్గిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్,ఎంపీడీవో అంజి రెడ్డి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర చారి,రాందాస్ నాయక్ ,హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, ఏఎన్ఎం నాగమ్మ,ఆశా కార్యకర్తలు,ఉపాధ్యాయుల,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఎన్యూమరేషన్ పరిశీలిస్తున్న నరసింహా రెడ్డి

నాగారం జూలై 13 ప్రజా జ్యోతి:
నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామం లో సోమవారం సర్ ఎన్యూమరేషన్ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పానుగంటి నరసింహా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పక



సర్ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని అన్నారు.రాష్ట్రం లో రెండు చోట్ల ఓట్లు కలిగిన వారి నీ గుర్తించి ఓటర్ లిస్ట్ ను పారదర్శకంగా తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రతి ఒక్కరు బి ఎల్ వో లకు సహకరించి సర్ ను త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకట బిక్షం సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి నాయకులు బత్తుల కర్ణాకర్ శ్రీను కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ సిల్క్ చేనేత సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని వినతి

నార్కట్ పల్లి, జూలై 13 ( ప్రజా జ్యోతి):
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామంలో బాలాజీ సిల్క్చేనేత సహకార సంఘం నూతన సభ్యులు సోమవారం నకిరేకల్ ప్రభుత్వ విప్, శాసన సభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, సర్పంచ్ కర్నాటి వెంకన్న, సంఘం అధ్యక్షులు చిట్టిపోలు



పాపయ్య, కార్యదర్శి పున్న వెంకటేశం, ఉపాధ్యక్షులు బడుగు శివకుమార్, కోశాధికారి గూడ విజయలక్ష్మి , చిట్టిపోలు పద్మ, గర్దాసు వెంకటేశ్వర్లు, శ్యామల నాగార్జున, కోట రాములు పాల్గొన్నారు.

## వాన కోసం 'చుట్టుకాముడు'

ఆత్మకూర్, ఎం జూలై 13(ప్రజా జ్యోతి):
వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మేలు జరగాలని కోరుతూ యాదాద్రి



భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలంలోని సర్వేపల్లి గ్రామ మహిళలు సోమవారం సంప్రదాయబద్ధంగా చుట్టుకాముడు పాటలు పాడారు. గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ వానదేవుడిని వేడుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వ్యవసాయ పనులు ఊపందుకుని పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ మహిళలు జానపద గేయాలతో గ్రామంలో సందడి చేశారు.. కార్యక్రమంలో గ్రామ మహిళలు, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కళా ప్రదర్శనలతో ఓటర్ సమగ్ర సర్వేపై ప్రజల్లో చైతన్యం

తుంగతుర్తి, జూలై 13 (ప్రజా జ్యోతి):
భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తుంగతుర్తి మండలంలోని



కొత్తగూడెం, సంగెం గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సోమవారం కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీం లీడర్ గంటా బిక్షపతి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. తెలంగాణలో ఈ సర్వే, ఎన్యుమరేషన్ ప్రక్రియ జూన్ 25 నుంచి కొనసాగుతోందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా నకిలీ, మరణించిన, అర్హత లేని ఓటర్ల పేర్లను తొలగించి, ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా రూపొందిస్తున్నట్లు వివరించారు. 2002 నాటి ఓటర్ల వివరాలతో ప్రస్తుత జాబితాను అనుసంధానం చేస్తున్నందున చిరునామా మారినవారు, ఒకే కుటుంబంలో డూప్లికేట్ ఓట్లు ఉన్నవారు తప్పనిసరిగా తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే యువత తమ తల్లిదండ్రుల వివరాలను కచ్చితంగా సమర్పించాలని, ఆ వివరాల ఆధారంగానే కొత్త ఓటు నమోదవుతుందని తెలిపారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. కళారూపాల ద్వారా ప్రజలకు ఓటు నమోదు, సవరణ ప్రక్రియపై సులభంగా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రమేష్, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు కలకోట్ల మల్లేష్,పంచాయతీ కార్యదర్శులు,కళాకారులు గడ్డం ఉదయ్, పల్లెల లక్ష్మణ్, పల్లెల రాము, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి , ములకలపల్లి మల్లమ్మ, నేమ్మది స్రవంతి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జే ఎఫ్)సూర్యాపేట జిల్లా కమిటీ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 13(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అయితబోయినరాంబాబు గౌడ్,బుక్క రాంబాబు అన్నారు.టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ మేరకు సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ జాప్యం లేకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, ఇచ్చిన హామీ ప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ ఏర్పాటు చేసి అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల భద్రతకు కఠినమైన చట్టాలు తీసుకురావాలని,రైల్వే పాస్ ను పునరుద్ధరించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తిరి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీఖున పైన పేర్కొన్న డిమాండ్ల సాధనకు హైదరాబాదు సమాచార భవన్ ముందు జరిగే ధర్నాను సూర్యాపేట జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు



కోరారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లారావు,నాయకులు ఎరుకల సైదులు గౌడ్,వేల్పుల ప్రవీణ్,మోత్కూరి మధు బుక్క ఉపేందర్,మద్ది మల్లేష్ బొడ్డు నాగరాజు,చిలకల వెంకట్,సుందర్,జంపాల ఉపేందర్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యే విజయానికి పునాది – రెవరెండ్ ఫాదర్ రాజశేఖర్

### మేరీ మదర్ పాఠశాలలో ఘనంగా నూతన విద్యా సంవత్సరం వేడుకలు విద్యార్థులకు ఆశీర్వచనాలు, విలువలతో కూడిన విద్యపై దిశానిర్దేశం

తుంగతుర్తి, జులై 13,(ప్రజా జ్యోతి):
విలువలతో కూడిన విద్యనే విజయానికి పునాది అని రెవరెండ్ ఫాదర్ రాజశేఖర్ అన్నారు.మేరీ మదర్ పాఠశాలలో



సోమవారం నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్ రాజశేఖర్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి అంశాలపై ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యేకంగా ఆశీర్వదించి, నూతన విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్కరూ విద్యతో పాటు మంచి నడవడికను అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, స్వాగత కార్యక్రమాలు ఆకట్టుకోగా, నూతన విద్యా సంవత్సరాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ టానియా, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మెరీనా, స్టాఫ్ సెక్రటరీ మిస్టర్ సతీష్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి):
పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి 21వ ప్రతిష్ఠాపన వార్షిక మహోత్సవానికి





సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం భూదాత, వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త సమాజం ట్రస్ట్ సభ్యులు యావత్ భక్తులు వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు పొందాలని ఆహ్వానించారు. మహోత్సవానికి ఆహ్వానిస్తూ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆకాంక్ష యాదవ్లను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం ట్రస్ట్ అధ్యక్షుడు రాపోలు జ్ఞానేశ్వర్ (అడ్వకేట్), ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, కోశాధికారి చిలువేరు బాలనర్సింహ, జెల్లా వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో అక్షరాల బాటలో శ్రీహంష్

భూదాన్ పోచంపల్లి, జులై 13 (ప్రజాజ్యోతి):
పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సాక్షిగా చేసుకుని భీమనపల్లి గ్రామానికి చెందిన మీసాల సైదులు తన కుమారుడు శ్రీహంష్ విద్యాభ్యాసాన్ని సోమవారం ప్రారంభించారు. పాఠశాలకు వెళ్లే ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం శ్రీహంష్ తొలిసారిగా పాఠశాలకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నాడు. మీసాల సైదులు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన విద్యా మార్గం ప్రతి చిన్నారికి ఆదర్శమని, విద్యతో పాటు రాజ్యాంగ విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు.



## ఆకాశం కరుణించాలని పరమేశ్వరునికి జలాభిషేకం

ఆత్మకూరు, ఎం జూలై 13 (ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆత్మకూరు మండలంలోని స్థానిక శివాలయంలో సోమవారం పరమేశ్వరునికి ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి





సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, దేవస్థానం చైర్మన్ పైళ్ల దామోదర్ రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## అల్బెండజోల్ మాత్రలు పంపిణి చేసిన కౌన్సిలర్

భువనగిరి,జులై 13(ప్రజాజ్యోతి):
జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్,సుమయ్య షఫీక్ అహ్మద్ పాల్గొని విద్యార్థి నులకు నులి పురుగుల





నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతుఆరోగ్యవంతమైన విద్యార్థులే దేశ భవిష్యత్తు" అనే సందేశంతో వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్య క్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంతోష్ ఆయుష్మాన్ సిబ్బంది,ధనమ్మ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన బాల్యానికి "ఆల్బెండాజోల్ మాత్రే రక్షణ"

కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి

భూదాన్ పోచంపల్లి, జులై 13 (ప్రజాజ్యోతి):
మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ యూపీఎస్ పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండో వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి హాజరై విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రల ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు నులిపురుగుల సమస్యతో పాటు రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలకు




గురికాకుండా ఉండేందుకు ఆరోగ్యవంతమైన బాల్యానికి "ఆల్బెండాజోల్ మాత్రే రక్షణ"అని ఆయన తెలిపారు. ఒకటి నుండి 19సంవత్సరల ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఈ మాత్రను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్టెల్లా మేరీ, ఆశా కార్యకర్తలు నాగమణి, మనోహర, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నస్తీపూర్‌లో కాలబైరవ స్వామికి అభిషేకం




**హత్నూర 13జులై (ప్రజాజ్యోతి)** మండలంలోని నస్తీపూర్ గ్రామంలో సోమవారం నాడు కాలభైరవ స్వామి కి అభిషేకం చేసారు.వందేళ్ల కు ఒకసారి వచ్చే అత్యంత అరుదైన మహా శైవాక్షయోగం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ అభిషేకం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ ఈ అభిషేకం ఫలితంగా పుష్కలంగా వర్షాలు కురిస్తే రైతాంగం మరియు ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్,వార్డు సభ్యులు శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు యువతి యువకులు పాల్గొన్నారు.

### వివిధ పాఠశాలలను ఆకస్మికంగా
# సందర్శించిన మండల విద్యాధికారి సురేష్



**కల్హేర్, జూలై 13 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి (ఎంఈఓ) బి. సురేష్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. రాపర్తి, మీరుకాన్‌పేట్, పొమ్యా నాయక్ తండా, కొత్త తిరుగుతాండ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన ఆయన పాఠశాలల్లోని మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు, భవనాల పరిస్థితిని పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించిన విషయాన్ని సమీక్షించిన ఎంఈఓ, విద్యార్థులకు ప్రతి ఉదయం తప్పనిసరిగా (ఎఫ్. ఆర్. ఎస్ )అందించాలని ఆదేశించారు. అలాగే రెండో విడత పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానికి చేరుకున్నాయని, ప్రధానోపాధ్యాయులు వాటిని వెంటనే తీసుకెళ్లి ప్రతి విద్యార్థికి పంపిణీ చేయాలని సూచించారు. రాపర్తి ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన బి. సురేష్, స్కావెంజర్ సహాయంతో వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాలల్లో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఆయన స్పష్టం చేశారు.




# ఫత్తేపూర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి... 10 మంది అరెస్ట్
ఎస్ఐ రవిగౌడ్



**కల్హేర్, జూలై 13 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జుల్లా లోని కల్హే ర్ మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు మెరుపు దాడి నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం అందడంతో ఎస్ఐ రవిగౌడ్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఘటన స్థలం నుంచి రూ. 16,130 నగదుతో పాటు 10 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, పేకాట ఒక సామాజిక వ్యసనమని, దీనివల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే పేకాట వంటి అక్రమ కార్యకలాపాలు దొంగతనాలు, మద్యపాన వ్యసనం వంటి ఇతర నేరాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ రవిగౌడ్ స్పష్టం చేశారు.

# ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ



**హత్నూర 13జులై (ప్రజాజ్యోతి)** మండలంలోని నస్తీపూర్ గ్రామంలో సోమవారం నాడు స్థానిక ప్రాథమిక పాఠశాలను ఎంపిడిఓ శంకర్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరు శాతాన్ని, కొత్తగా చేరిన విద్యార్థుల సంఖ్యను, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాలకు కావలసిన సౌకర్యాలు ఆరాతీశారు, పేయింట్, అదనపు తరగతి గదుల కోసం సానుకూలంగా స్పందించారు. సులభతరమైన విద్యాబోధన గురించి ఉపాధ్యాయులు ఆయనకు వివరించారు. విద్యార్థులకు ఇస్తున్న రాగి జావ, కోడిగుడ్లు, గురించి తెలుసుకున్నారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వంట పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ప్రధానోపాధ్యాయులు లోకనాథం, ఉపాధ్యాయులు నరేష్, వాలంటీర్ ప్రవళిక, ఫీల్డ్ అసిస్టెంట్లు సాయిలు, వెంకటయ్య, పాఠశాల సిబ్బంది లక్ష్మీబాయి, బాలమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దోమల నివారణకు క్రిమిసంహారక
# మందుల పిచికారీ: కోడి గంగారాం కల్హేర్

**కల్హే ర్ 13.జూలై ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా: కల్హే ర్ గ్రామంలో దోమల బెడద నివారణతో పాటు పిచ్చి మొక్కల నిర్మూలన కోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్రిమిసంహారక మందుల పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కోడి గంగారాం, పంచాయతీ కార్యదర్శి కృష్ణాచారి ఆధ్వర్యంలో గ్రామంలోని లైబ్రరీ, ప్రభుత్వ పాఠశాల, పోలీస్ స్టేషన్, మురికి కాలువలు, ప్రజా ప్రదేశాలు మరియు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్రిమిసంహారక మందులు పిచికారీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడి గంగారాం మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎక్కడైనా మురుగు నీరు నిల్వ ఉండటం, దోమల బెడద లేదా పిచ్చి మొక్కల సమస్య కనిపించిన వెంటనే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి. మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# ఎస్సీ జాతీయ కమిషన్‌కు బేడ(బుడ్గ) జంగమ సమస్యపై వినతి



**జహీరాబాద్ జులై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** సికింద్రాబాద్‌లోని కవాడిగూడలో జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మఠపతి నాగయ్యస్వామి జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వర్, కార్యదర్శి గుడై శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.బేడ (బుడ్గ) జంగమ కులానికి చెందిన వారు కాని కొందరు అక్రమంగా కుల ధ్రువపత్రాలు పొందుతూ ప్రభుత్వం, నిజమైన బేడ (బుడ్గ)జంగమలను మోసం చేస్తున్నారని ఆయన వినతిలో పేర్కొన్నారు. ఆంత్రోపాలజీ నిబంధనలను పాటించకుండా అక్రమ ధ్రువ పత్రాల జారీకి సహకరిస్తూ అధికార దుర్విని యోగానికి పాల్పడుతున్న అధికారుల పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నిజమైన బేడ (బుడ్గ) జంగమ కులానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారు సానుకూలంగా స్పందించారు.

# ఓటు కోల్పోకుండా జాగ్రత్త పడాలి
**– జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి**




**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ మండలంలోని దిడ్గి సత్వర్ తుమ్కుంట గ్రామలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ నర్సింహా రెడ్డి పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయి ఏజెంట్లు బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శ కంగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమో దయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, 2002 ఓటర్ల డేటా మ్యాపింగ్ మరియు సవరణలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శ కాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరించారు. దిడ్గి గ్రామంలో 4 హెల్ప్ లైన్ డిస్కులు, తుంకుంట గ్రామంలో మూడు 3 హెల్ప్ లైన్ డిస్కులు, సత్వార్ గ్రామంలో 6 హెల్ప్ లైన్ డిస్కులు, ఏర్పాటుచేసిన గ్రామ అధ్యక్షులను జిపిఓ లను పంచాయతీ సెక్రెటరీ లను సర్పంచులను అభినందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహా రెడ్డి కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి.పి రాములు, కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, దిడిగి సర్పంచ్ సోమప్ప,సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, సీనియర్ నాయకులు నర్సింహులు సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తుంకుంట గ్రామ అధ్యక్షుడు సుధాకర్ మరియు బీఎల్వోలు, బీఎల్‌ఏలతో పాటు పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరుద్ర వేళ దత్తగిరిలో విశేష పూజలు
**– జ్యోతిర్లింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం – శివనామ స్మరణతో మనశ్శాంతి: పీఠాధిపతి**



**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా బాసిల్లు తున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో సోమవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించు కుని ప్రత్యేక పూజ నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, జ్యోతిర్లింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం, మహా మంగళ హారతి నిర్వ హించారు.




వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలు, అర్చన ల్లో పాల్గొని శివుని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య వైరాగ్య శిఖామణి అవధూత గిరి, తెలుగు రాష్ట్రాల మహా మండలేశ్వర డాక్టర్ సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్ మాట్లాడుతూ ...ఆరుద్ర నక్షత్రం పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదని తెలిపారు. ఈ రోజున భక్తిశ్రద్ధలతో రుద్రాభి షేకం నిర్వహించి, "ఓం నమః శివాయ" మంత్రాన్ని జపిస్తే మనశ్శాంతితో పాటు దైవాను గ్రహం లభిస్తుందన్నారు. శివనామ స్మరణతో ధర్మమార్గంలో నడుస్తూ సనాతన ధర్మ విలువలను ఆచరించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఆనందగిరి, నందిని శ్రీ, ఆధ్యాత్మిక ప్రవచనకర్త రాచయ్య స్వామి, అర్చకులు శ్రీపాద్ స్వామి, నాగేంద్ర స్వామి, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే బాలికల ఆరోగ్య రక్షణ
**– డీ-వార్మింగ్ డే సందర్భంగా జోగిపేట**
**బాలికల ఉన్నత పాఠశాలలో ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ**



**అందోలు, (ప్రజాజ్యోతి):** పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జాతీయ డీ-వార్మింగ్ డే కార్యక్రమాన్ని జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థినులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు శుభ్రంగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, మరుగుదొడ్ల వినియోగం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అలవాట్లు పాటిస్తే నులిపురుగుల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందోల్--జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మాట్లాడుతూ, బాలికల ఆరోగ్యం కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా కీలకమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు హేమలత, డాక్టర్ శంకర్ నాయక్ విద్యార్థినులకు ఆరోగ్య సూచనలు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సిస్టర్స్ సుజాత, ఆశా వర్కర్ శాంత, సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినులకు మాత్రలు అందజేసి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### గ్రామ పంచాయతీ కల్హేర్‌లో ప్రత్యేక (సర్) క్యాంపు నిర్వహణ: పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి



**కల్హే ర్. 13.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి గ్రామ పంచాయతీ కల్హే ర్ లో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు, మార్పులు, సవరణలు,. సంబంధించిన సేవలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కోడి గంగారాం, సర్పంచ్ పి. మహేష్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఎవరి పేరు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు.. డి స్వప్న. ఎస్ సునీత,.నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చారి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పాలనలో
# శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి
**– ప్రభుత్వ వైఫల్యాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు – మాజీ మంత్రి హరీష్ రావు**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 13:** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, ప్రభుత్వ వైఫల్యాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో నేరాల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపిస్తూ, చట్టం ముందు అందరూ సమానమేనని, అవసరమైతే ముఖ్యమంత్రిపైనా కేసు నమోదు చేయాలని అన్నారు. పోలీసులు రాజకీయ కక్ష సాధింపులకు మాత్రమే ఉపయోగపడుతున్నారని, ప్రజల భద్రత



విషయంలో మాత్రం విఫలమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై వేగంగా చర్యలు తీసుకునే పోలీసులు, తీవ్రమైన నేరాల్లో మాత్రం అదే చురుకుదనం చూపడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడుతున్న పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వ్యవసాయ రంగంపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తోందని అన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో నీటిని వృథా చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, ధాన్యం కొనుగోలు, బోనస్, రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా వంటి అంశాల్లో రైతులను మోసం చేసిందని ఆరోపించారు. విద్యా రంగంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందలేదని అన్నారు. ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, కేసీఆర్ కిట్, రైతుబీమా,బిసి బందు, దళిత బందు వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయిందని, నారాయణఖేడ్‌లో మూడు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు వస్తోందని అన్నారు. నారాయణఖేడ్, ఆందోల్ ప్రాంతాల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టు పనులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో నారాయణఖేడ్‌లోని బసవేశ్వర విగ్రహం నుంచి సంగమేశ్వర ప్రాజెక్టు వరకు భారీ పాదయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కేవలం 9 స్థానాలకే పరిమితం చేసి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ..ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి బూత్, ప్రతి ఇంటికి విస్తరించేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా సభ్యత్వ నమోదు చేపట్టి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడటమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావ్, మెదక్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి,మాజీ జడ్పీ ఛైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి,నాయకులు శివకుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్,పట్నం మాణిక్యం, శ్రేయా రెడ్డి, గీతారెడ్డి,మోహిద్ ఖాన్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,పార్టీ ఖేడ్ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నగేష్,జంగం శ్రీనివాస్,సత్యనారాయణ, సుభాష్,రాంసింగ్, నజీబ్, రవీందర్ నాయక్, సంజీవన్ రావ్, ముజమ్మిల్, నర్సిములు, లక్ష్మణ్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

● బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వృక్షార్పణ కార్యక్రమం





**సిద్దిపేట, జులై 13 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేట జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వృక్షార్పణ(మొక్కలు నాటే) కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు. బజరంగ్దళ్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పర్యావరణ హితాన్ని, దేశ ప్రజల హితాన్ని కోరుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రశాంత్ నగర్ వైకుంఠధామం, అనాధ శరణాలయ ఆవరణలో బజరంగ్ దళ్ కార్యకర్తలు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా బజరంగ దళ్ సంయోజక్ బైరి మురళీ మాట్లాడుతూ ఇప్పుడు ఏ విధంగా అయితే మనం నీళ్ళని కొని తాగుతున్నామో రాబోయే రోజులలో గాలిని ఆక్సిజన్ కూడా కొనే పరిస్థితి వస్తుందని ముందస్తుగా బజరంగ్దళ్ ఆలోచించి ఈ యొక్క చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు .అదేవిధంగా దేశవ్యాప్తంగా భారతీయులందరూ చెట్లను కాపాడుతూ వాటి పరిరక్షణ బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం కో కన్వీనర్ గ్యాదరి రాజారాం, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి పొదిలా శ్రీనివాస్, జిల్లా గోరక్ష ప్రముఖ్ మెర్గు అజయ్, మటమందిర్ ప్రముఖ్ బచ్చు నాగేందర్, సహ మాతృ శక్తి సంయోజక రాణి, సిద్దిపేట నగర బజరంగ్ దళ్ సంయోజక్ చిట్టాపురం అనిల్, డాక్టర్ చంద్రారెడ్డి, బైరి పవన్, దివన్ శమంత్, బచ్చు శశాంక్, బసంగారి కిరణ్, నవీన్, ఆదర్శ్, అర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

### నటరాజ్ సర్జికల్‌లో ప్రిస్క్రిప్షన్

# లేకుండానే హెచ్ వన్ డ్రగ్స్ అమ్మకాలు

● డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్ సుస్మి తనిఖీ ● నటరాజ్ సైంటిఫిక్ సర్జికల్‌కు షోకాజ్ నోటీసు
● ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం



**సిద్దిపేట అర్బన్, జూలై 13(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విచ్చలవిడిగా హెచ్ వన్ డ్రగ్స్ అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో సోమవారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్ సుస్మి నిర్వహించిన తనిఖీల్లో నటరాజ్ సైంటిఫిక్ అండ్ సర్జికల్ షాపు లో నిబంధనలు ఉల్లంఘించినట్లు వెలుగులోకి వచ్చింది తనిఖీల సందర్భంగా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయించడం, సరైన బిల్లులు (ఇన్వాయిస్‌లు) జారీ చేయకుండా మందులు అమ్ముతున్నట్లు డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ సుస్మి




గుర్తించి పై అధికారి ఏడి రాజుకు రిపోర్ట్ అందించారు. నిబంధనలు ఉల్లంఘన జరిగినట్లు గుర్తించి నటరాజ్ సైంటిఫిక్ అండ్ సర్జికల్ కు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టంలోని నిబంధనల మేరకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఏడి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జారీ చేసిన నోటీసుకు నటరాజ్ సర్జికల్ నుంచి 7 రోజులలో వివరణ అందిన అనంతరం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను వైద్యుల చీటీ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధమని, అన్ని మెడికల్ షాపులు తప్పనిసరిగా బిల్లులు జారీ చేయడంతో పాటు ఔషధ విక్రయ నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# కనీస వేతనం అమలు చేయాలని వివోఏల డిమాండ్



**మిరుదొడ్డి, జూలై 13, (ప్రజా జ్యోతి ) :** మహిళా సంఘాల అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఏలకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని వివోఏలు డిమాండ్ చేశారు.సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని మహిళా సమైక్య వద్ద వివోఏలు నిరసన వ్యక్తం చేసి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం వివోఏ లకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ప్రతి వివోఏ కి 18 వేల కనిస వేతనంతో పాటు, 10 లక్షల భీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, స్వప్న , జమున ,లావణ్య, మంగమ్మ, పద్మ, బుజ్జమ్మ, పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

– టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**సిద్దిపేట,జూలై 13(ప్రజాజ్యోతి):-** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ( తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతికి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో పాటు, వార్తలు, స్టోరీల సేకరణ సమయం లో అధికార, ప్రజాప్రతినిధుల వేధింపులపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. టి డబ్ల్యూ జె ఏఫ్ బాధ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్‌కార్డులివ్వాలనీ, కంట్రిబూషన్‌ను ప్రభుత్వమే జర్నలిస్టుల తరపున చెల్లించాలనీ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇండ్లస్థలాలు వెంటనే ఇవ్వాలనీ, యుద్ధప్రాతిపదికన ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని విజ్ఞప్తి చేశారు. రాత్రిపూట మహిళా జర్నలిస్టులకు పనిచేసే ప్రదేశం నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలనీ, జర్నలిస్టులకు ఉచితంగా ఆర్టీసీ, మెట్రో పాసులను అందజేయాలనీ, రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం మోడీ సర్కార్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు రేవంత్ కుమార్, భాస్కర్, ప్రేమ్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, రాజు ,కిష్టయ్య, యాదగిరి, జనార్దన్, నర్సింలు, రాములు, చంద్రం, మోహన్, సంజీవ్, నరసింహారెడ్డి, శ్రీను, డీజే ఎఫ్.టి సభ్యులు చందు, తదితరులు పాల్గొన్నారు.



# నైతిక విలువలు నేర్పించటమే "శ్రీవాణి" లక్ష్యం

● విలువలు చాటి చెప్పే చిత్ర వీక్షణ




**సిద్దిపేట, జులై 13 (ప్రజాజ్యోతి):-** విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, విలువలు పెంపొందించదటమే లక్ష్యంగా శ్రీవాణి హై స్కూల్ ముందుకు సాగుతుందని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ సత్యం పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభించిన నాటి నుండి ఇదే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా మంచి సందేశం ఉన్న చిత్రాలను కూడా విద్యార్థులకు చూపిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో ఫస్ట్ మూవీ షోను శ్రీవాణి స్కూల్ కు చెందిన 680 మంది విద్యార్థులతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, మంచి విలువలు, ఆలోచనా శక్తిని పెంపొందించే లక్ష్యంతో భారత నగర్ లోని శ్రీవాణి స్కూల్ పని చేస్తుందన్నారు. పట్టణంలోని బాలాజీ టాకీస్ లో ప్రదర్శితమవుతున్న అప్పు -- ది క్రేజీ బాయ్" చిత్రాన్ని వీక్షించారు. సినిమాలోని సందేశాలు, విలువలు, జీవిత పాఠాలను నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు జీవిత విలువలను నేర్పే అనుభవాలు కూడా అవసరమని, మంచి సందేశం ఉన్న చిత్రాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయన్నారు. అందుకే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ చిత్రంలో జంతు సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, మూగజీవాలపై ప్రేమ, కరుణ వంటి విలువలను హృదయానికి హత్తుకునే విధంగా చూపించారని, జంతువులను ప్రేమించాలని, వాటిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ఈ చిత్రం బలంగా అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

● ఎస్ఐఆర్‌లో స్వచ్ఛంద భాగస్వామ్యం ● విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రమీల







**సిద్దిపేట, జూలై 13(ప్రజాజ్యోతి):-**సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్), సిద్దిపేటకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని విశేష సేవలందిస్తున్నారు. ప్రజలకు సులభంగా సేవలు అందేలా మున్సిపల్ అధికారులకు సహకరిస్తూ, కార్యక్రమ నిర్వహణలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు



అవసరమైన సమాచారాన్ని అందించడం, దరఖాస్తుల పరిశీలనలో సిబ్బందికి సహకరించడం, కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మార్గనిర్దేశం చేయడం, పత్రాల నిర్వహణలో సహాయపడడం వంటి బాధ్యతలను విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించారు. సేవా కార్యక్రమం పట్ల విద్యార్థులు ప్రదర్శించిన అంకితభావాన్ని అధికారులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ ప్రమీల మాట్లాడుతూ జాతీయ సేవా పథకం విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప వేదిక అని అన్నారు. సమాజ అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాఉపయోగ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దరిపల్లి నగేష్ మాట్లాడుతూ, "నాట్ మీ బట్ యూ"(మా కోసం కాదు మీ అందరి కోసం) అనే ఎన్ ఎస్ ఎస్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపించడమే ఈ సేవా కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు సేవా భావంతో పాటు పరిపాలనా వ్యవస్థపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు మరియు ప్రజలు అభినందించారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరగడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. అంతకుముందు కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేయడం చేశారు

ఈ కార్యక్రమంలో కళాశాల ఏజీ ఎం సి దేవయ్య, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు విజయ్, భాస్కర్,జి యఫ్ సి అధ్యాపకులు సత్యనారాయణ, ఆంగ్ల అధ్యాపకులు రఘు, రాజ్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# 47 రోజుల్లో రూ.94.93 లక్షల హుండీ ఆదాయం

● కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు పూర్తి



**కొమురవెల్లి, జూలై 13 (ప్రజా జ్యోతి):-** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో భాగంగా 47 రోజుల హుండీ ఆదాయం రూ.94,93,627 గా నమోదైంది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హుండీల ద్వారా రూ.94,93,627 నగదు, 56 గ్రాముల 600 మిల్లీ గ్రాముల మిశ్రమ బంగారం, 3 కిలోల 500 గ్రాముల మిశ్రమ వెండి, అలాగే 32 విదేశీ కరెన్సీ నోట్లు భక్తుల కానుకల రూపంలో సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శివ రామకృష్ణ భజన మండలి సమితి సేవా సభ్యులు పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో కే. సుధాకర్ రెడ్డి, సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో మారుతి, పర్యవేక్షకులు ఎన్. చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది, అర్చకులు, పోలీసు సిబ్బంది, స్వర్ణకారుడు నర్సింహాచారి, ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### వీఓఏలను తొలగించాలని వినతిపత్రం

# అందచేసిన అల్వాల గ్రామస్తులు



**మిరుదొడ్డి, జూలై 13, (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని అల్వాల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీడీ జగదేవ్ శర్మను కలిసి గ్రామంలోని వీఓఏ (ఎూా)లను తొలగించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వీఓఏల అవకతవకల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే వారిని తొలగించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు, వార్డు సభ్యులు రాములు, నాగలక్ష్మి, స్వామి, రేష్మ, సాధక్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు హైమద్, యువ నాయకులు నితిన్, సాగర్, ఇమ్రాన్, రంజిత్, స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 18 వేలు అమలు చేయాలి

● 10 లక్షల భీమా సౌకర్యం ● ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్‌తో పాటు నెట్
● ఆదాయం లేని గ్రామ సంఘాలకు 20 లక్షల స్పెషల్ ఫండ్ ఇవ్వాలి ● వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి





**గజ్వేల్ జూలై 13 (ప్రజా జ్యోతి):** ప్రతి వివోఏ లకు కనీస వేతనం 18 వేల తో పాటు,ఉద్యోగ భద్రత కల్పించాలని జగదేవపూర్ ఐకెపి వివోఏ ల మండల అధ్యక్షులు బిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని సంతోష మండల సమాఖ్య కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐకెపి ఎపిఎం నర్సయ్య కు వివో ఏలు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వివోఏల మండల అధ్యక్షులు బిక్షపతి రెడ్డి మాట్లాడుతూ...ప్రతి వివోఏ లకు కనీస వేతనం 18 వేల తో పాటు,ఉద్యోగ భద్రత కల్పించాలని ఐకెపి వివోఏ ల మండల అధ్యక్షులు బిక్షపతి డిమాండ్ చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం గ్రామస్థాయిలో సేవలందిస్తున్న ఐకెపి వివోఏలకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని వివోఏలు కోరారు.గత 25 సంవత్సరాలుగా గ్రామీణ మహిళల అభ్యున్నతి, స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు వివోఏలకు కనీస వేతనం అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వివోఏ కి నెలకు రూ.18,000 వేల కనీస వేతనం చెల్లించడంతో పాటు, రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు.సెర్ప్ నుండి ఇచ్చిన సర్కులర్ ప్రకారం గ్రామ సంఘం నుండి వేతనాలు పెంచాలి.అలాగే ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ తో పాటు నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆదాయం లేని గ్రామ సంఘాలకు రూ.20 లక్షల స్పెషల్ ఫండ్ ఇవ్వాలన్నారు.వివోఏల సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని,లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివోఏ లు శ్రీనివాస్ రెడ్డి రమేష్ సుదర్శన్ సంతోష్ శంకర్ మహేష్ రమేష్ శివ దాస్ వినోద జహేద విజయ రేణుక సరళ సరిత అరుణ భవాని తదితరులున్నారు.

# ప్రజావాణిలో ప్రజల గోసలకు స్పందన

**– 154 వినతులు స్వీకరించిన కలెక్టర్ దీపక్ తివారి**





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13 (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 154 వినతులు, ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును గంభీరంగా పరిగణించి, అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, జడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఆర్‌ఓ స్వర్ణలతతో పాటు జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల15న జిన్గూర్తిలో శ్రీనివాస్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు

**– క్రీడాకారులు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలి**




**తాండూరు జులై 13 ప్రజా జ్యోతి :** ఈనెల 15న తాండూరు మండలం జినుగూర్తి గ్రామంలో పి.శ్రీనివాస్ మెమోరియల్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామానికి చెందిన పి.రాములు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుడు 15జులై 2022న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో జ్ఞాపకార్థం శ్రీనివాస్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాలీబాల్ క్రీడాకారుడిగా రాణించాలనే ఆశయాన్ని స్మరించుకుంటూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.నా కుమారుడు శ్రీనివాస్ వర్ధంతి రోజున జరిగే కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనం కలిగి ఉన్న యువకులలో సొంత వాహనంతో పాటు లైసెన్సు వాహన పత్రాలు ఉన్నవారికి తనవంతు సహాయంగా 50 మందికి హెల్మెట్లు అందజేయనున్నట్లు చెప్పారు. ప్రాణం విలువైంది కావున రక్షణార్థం ద్విచక్ర వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించికోవడానికి అందజేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి గ్రామ యువకులు సహకరించాలని ఆయన కోరారు.వాలీబాల్ పోటీలు ముగిసిన అనంతరం తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య, రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధుల ద్వారా విజేతలకు నగదు బహుమతులతో పాటు హెల్మెట్ అందజేసే కార్యక్రమం ఉంటుందన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ గడువును పొడిగించాలి

**– ఎన్యుమరేషన్ ఫామ్ నింపడంపై ఓటర్లలో ఆందోళన అపోహలు.**
**– 2002 ఓటర్ లిస్టుకు సంబంధించిన బంధువుల వివరాలు వ్రాయడంలో అష్ట కష్టాలు**




**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 13 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఓటరుకు బిఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫామ్ లు అందించిన వాటిని బిఎల్ఓ లకు తిరిగి ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది.అందుకు కారణం ఎన్యుమరేషన్ ఫామ్ లు అందుకున్న ఓటర్లు సాంకేతిక సమస్యలు, పాత వివరాల ఆధారంగా రూపొందించిన లింకులు అవసరమైన సమాచారం అందుబాటు లేకపోవడం,వంటి కారణాలతో ప్రక్రియ నత్తనడకన సాగుతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఓటర్ల వివరాల ధ్రువీకరణ కోసం అందుబాటులో ఉంచిన లింకు 2002 నాటి ఓటరు జాబితాకు సంబంధించినదిగా ఉండడంతో చాలా మంది తమ వివరాలు గుర్తించలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న నివాస చిరునామాలు కుటుంబ సభ్యుల వివరాలు ఓటరు సంఖ్యలో ఇతర సమాచారం సరిపోక పారాలు పూర్తి చేయడం కష్ట సాధ్యమవుతుందని వాపోతున్నారు. చాలాచోట్ల ఈ ప్రక్రియ 60 శాతానికి మించి జరగలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న గడువులో ప్రతి అర్హత కలిగిన ఓటరు తన వివరాలను సరి చేసుకుని ఫారాలు సమర్పించడం కష్టమవుతుందని ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ గడువును మరికొంత కాలం పెంచాలని, తొందరపాటుతో ప్రక్రియ ముగిస్తే అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు కాకపోయే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక బిఎల్వోల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎన్యుమరేషన్ ఫారాలు అందుకున్న ఓటర్లు ఫామ్ ఎలా నింపాలో తెలియక సందేహాల నివృత్తి కోసం బిఎల్వోల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.దీంతో బిఎల్వోలకు ఉన్న ఇతర పనులకు ఆటంకం ఏర్పడి సర్ ప్రక్రియ నత్తనడకతో పోటీపడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని మరికొంత కాలం పొడిగించాలి అనే విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి,చూడాలి మరి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో?

# చిన్నారుల ఆరోగ్యానికి ఆల్బెండాజోల్ తప్పనిసరి





**జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారీ పిలుపు**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13(ప్రజా జ్యోతి) :** చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం ఆల్బెండాజోల్ మాత్రలను తప్పనిసరిగా వినియోగించాల్సిందిగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వికారాబాద్ పట్టణంలోని సంఘం లక్ష్మీబాయి బాలికల జూనియర్ కళాశాలలో ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ విద్యార్థినీలకు స్వయంగా మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి ప్రభుత్వం ఏడాదిలో రెండుసార్లు ఉచితంగా ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేస్తోందన్నారు. నులి పురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఆల్బెండాజోల్ మాత్రల వినియోగం ద్వారా నులి పురుగులను సమర్థవంతంగా నివారించవచ్చని, తద్వారా పిల్లల ఆరోగ్యం, శారీరక-మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సుధాకర్ లాల్, కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో పంపిణీ

**– స్వయం ఉపాధికి ప్రభుత్వ ప్రోత్సాహం**
**– లబ్ధిదారుల్లో ఆనందం**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13(ప్రజా జ్యోతి) :** దివ్యాంగుల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి స్పష్టమైంది. రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటోలను పంపిణీ చేసే కార్యక్రమం సోమవారం వికారాబాద్ జిల్లాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామానికి చెందిన దివ్యాంగ లబ్ధిదారుడు జోగు బంద్యయ్యకు జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ దీపక్ తివారి చేతుల మీదుగా ఉచిత బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటోను అందజేశారు. ఈ వాహనం ద్వారా స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ట్రైనీ కలెక్టర్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి, రాములు (సీనియర్ అసిస్టెంట్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు జోగు బంద్యయ్య ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, దివ్యాంగుల సంక్షేమ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాన్ని వినియోగించి తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటానని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

# మర్పల్లిలో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

**– నియోజకవర్గంలో లోవోల్టేజ్ సమస్యలకు చెక్ – శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 13(ప్రజా జ్యోతి) :** గ్రామాల్లో విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ పరిధిలో రూ.3.04 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మర్పల్లి మండల కేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమున్న ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పట్లూర్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సభాపతి తన రక్తపోటును పరీక్షించించుకున్నారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ డీఈ సంజీవ్, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, పట్లూర్ సర్పంచ్ బనావత్ పరశురాం, మర్పల్లి సర్పంచ్ మాడుగు రామేశ్వర్, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ శాంత, వైద్యాధికారి వీవీఎస్ మానస హర్ష, వివిధ గ్రామాల సర్పంచులు సంజీవరెడ్డి, చుక్కా రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, ఆనంద్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బీఐ కొత్త డిజిటల్ నిబంధనలపై మేధోమథనం





## ఘనంగా ఎఫ్ఎక్స్ఓఎన్ 2026 సదస్సు

**శేరిలింగంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల చేపట్టిన ఆధునీకరణ చర్యలైన ప్రవాహ్, సెంట్రలైజ్డ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఐఎంఎస్)పై చర్చించేందుకు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గుర్తింపు పొందిన ఫుల్ ఫ్లెడ్జ్ మనీ ఛేంజర్స్ (ఎఫ్ఎఫ్ఎంసీ) ఆర్గనైజేషన్స్ సోమాజిగూడలో ఉన్న గులాబ్ ఉ ఫీ బాంక్వెట్ హాల్ లో 'ఎఫ్ఎక్స్ఓఎన్ 2026 - ది బ్రెయిన్‌స్టార్మింగ్' పేరిట ప్రత్యేక సదస్సు నిర్వహించాయి. ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత మేనేజర్ సుధాకర్ రావు దేశాయ్ సవరించిన నియంత్రణ మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. సభ్యుల సందేహాలను నివృత్తి చేస్తూ ఆచరణాత్మక అమలు, నిబంధనల పాటింపునకు సంబంధించిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఆర్‌బీఐ డిజిటల్ చర్యలను సభ్యులు స్వాగతించారు. సీఐఎంఎస్ పోర్టల్ ద్వారా ఎఫ్ఎఫ్ఎంసీ ఆథరైజ్డ్ డీలర్ కేటగిరీ-× బ్యాంకులపై ఆధారపడకుండా నేరుగా ఆర్‌బీఐకు నివేదికలు సమర్పించే వీలు కలిగిందని, ప్రవాహ్ ప్లాట్‌ఫారమ్ సింగిల్-విండో కాంప్లయన్స్ మెకానిజం ద్వారా నియంత్రణ ప్రక్రియలను సరళీకృతం చేసిందని అభిప్రాయపడ్డారు. కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటు, చిరునామాల మార్పు కోసం క్రమబద్ధీకరించిన ప్రక్రియలను కూడా అభినందించారు. ఇవి వ్యాపార నిర్వహణను సులభతరం చేసే, నియంత్రణ నిబంధనల పాటించడాన్ని పటిష్టం చేసే సానుకూల చర్యలని పేర్కొన్నారు. అదే సమయంలో, ఈ కొత్త నియంత్రణ విధానం గవర్నెన్స్, రిపోర్టింగ్, నిబంధనల అమలు,కార్యాచరణ సన్నద్ధతలో పెద్ద సవాళ్లను విసురుతోందని సభ్యులు గుర్తించారు. దీని కోసం ఎఫ్ఎఫ్ఎంసీలు తమ వ్యవస్థలను, ప్రక్రియలను, నిబంధనల అమలు సంస్కృతిని బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కొన్ని ఏడీ కేటగిరీ-×, ఏడీ కేటగిరీ-×× సంస్థల పెరుగుతున్న ఆధిపత్యం, అవి అనుసరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్కెట్ పోటీ నిరోధక పద్ధతుల పట్ల కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

ఇవి స్వతంత్ర ఎఫ్ఎఫ్ఎంసీల వృద్ధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. మారుతున్న నియంత్రణ అంచనాలకు అనుగుణంగా నడుచుకుంటూనే, వినియోగదారులకు సమర్థవంతంగా సేవలు అందించేందుకు వీలుగా ఎఫ్ఎఫ్ఎంసీలకు న్యాయమైన, పోటీతత్వంతో కూడిన వ్యాపార వాతావరణాన్ని కల్పించాలని ప్రతినిధులు సమిష్టిగా పిలుపునిచ్చారు.ఈ సదస్సులో గిరీష్ భాటియా కేకే ఫారెక్స్, పూణే,డీ కార్తికేయన్ ఏకేఆర్ ఫారెక్స్ సర్వీసెస్, కోయంబత్తూర్,నిర్మిత్ సెహగల్ ఏబీఎన్ ట్రావెల్స్ అండ్ ఫారెక్స్,ఢిల్లీ, క్రిస్టి సెబాస్టియన్ (ప్రీమియర్ ఫారెక్స్,కేరళ,గణేశన్ ఆర్‌కేకే ఫారెక్స్ ఉ సర్వీసెస్,చెన్నై, సుబ్రమణియన్ పీజీవీ వీఎస్ఎన్ మనీ ఎక్స్ఛేంజర్స్, చెన్నై,మహ్మద్ సుక్రి జెమ్ మనీ ఛేంజర్స్, చెన్నై,పీ రామకృష్ణ జీవీఆర్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం,ఆర్ రవికుమార్ క్యూబెక్స్‌ప్లస్ ఫారెక్స్, విశాఖపట్నం,సతీష్ వీ జియో ఫారెక్స్,విశాఖపట్నం, రషీదా బేగం అర్మేనియా ఫైనాన్షియల్,కరీంనగర్,ఎం ఎల్లా రెడ్డి సాంబ్‌టెక్ ఫారెక్స్ లిమిటెడ్, హైదరాబాద్,ధీరజ్ భట్నాగర్ సిఎన్‌మనీ ఫైనాన్షియల్,హైదరాబాద్, సోహ్రాబ్ సురానా అరిహంత్ ఫారెక్స్, హైదరాబాద్, పియూష్ గాంధీ క్యాప్నాక్స్ ఫారెక్స్, హైదరాబాద్,కే రవిశంకర్ ప్రిసైజ్ ఫారెక్స్, హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు బీ రాజా రెడ్డి మెసర్స్ రాజా ఫారెక్స్; ప్రెసిడెంట్, ఎఫ్ఈఎంటీఏ,ముఖేష్ గాంధీ మెసర్స్ క్యాప్నాక్స్ ఫారెక్స్ – సెక్రటరీ జనరల్, ఎఫ్ఈఎంటీఏ,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ, కేరళ దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి 80 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రేక్‌ఫాస్ట్ డ్రైవ్‌లో గో-కార్ట్ రేసింగ్ నిర్వహించిన స్పిన్నీ



**హైదరాబాద్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** డ్రైవింగ్ పట్ల అభిరుచి ఉన్న వారిని ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా స్పిన్నీ బ్రేక్‌ఫాస్ట్ డ్రైవ్‌లో గో-కార్ట్ రేసింగ్ నిర్వహించినట్లు స్పిన్నీ తెలంగాణ క్లస్టర్ హెడ్ మిస్టర్ బిశ్వజిత్ బోస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని ఫీనిక్స్ ట్రివియాలో ఉన్న స్పిన్నీ కార్ హబ్ నుంచి ప్రారంభమైన స్పిన్నీ బ్రేక్‌ఫాస్ట్ డ్రైవ్, నానక్‌రామ్‌గూడ సమీపంలోని ఎఫ్ఎన్ఎఫ్ అరేనా గో-కార్టింగ్ వద్ద గో-కార్ట్ రేసింగ్‌తో పాల్గొన్న వారిని ఆశ్చర్య పరిచిందని తెలిపారు. ఈ అనుభవాన్ని కస్టమర్లు తుకారాం, సంతోష్ కుమార్, మధు ప్రశంసించారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో స్పిన్నీ నాలుగు కార్ హబ్‌లు, విశాఖపట్నంలో ఒక స్పిన్నీ పార్క్ ద్వారా సేవలు అందిస్తోందని తెలిపారు. దేశ వ్యాప్తంగా 57కు పైగా కార్ హబ్‌లు, 76 నగరాల్లో కార్యకలాపాలతో ప్రతి నెల 10 వేలకుపైగా కార్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు.

# ఈనెల 25న చలో గాంధీ భవన్

**బివిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు**



**తాండూరు జులై 25 ప్రజా జ్యోతి :** ఈ నెల 25న చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ బివిహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు ఆసరా పెన్షన్‌ల పెంపు, నూతన పెన్షన్‌ల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి వికలాంగులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన తాండూరు ఉద్యమకారులు

**– ఉద్యమకారులకు టీజేఎస్ అండగా ఉంటుంది**
**– టీజేఏసి తాండూర్ నియోజకవర్గ చైర్మన్ సోమశేఖర్**



**తాండూరు జులై 13 ప్రజాజ్యోతి :** తాండూర్ నియోజకవర్గ ఉద్యమకారులు టిజెఎసి తాండూరు నియోజకవర్గ చైర్మన్ సోమశేఖర్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాంను కలిశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఒక్కో కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలనే డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని టీజేఏసి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామును కోరినట్లు చెప్పారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా, ఉద్యమంలో చేసిన సేవలు,త్యాగాలు, ప్రామాణికంగా తీసుకొని న్యాయం చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాలైన తాండూర్, వికారాబాద్, పరిగి, చేవెళ్ల ప్రాంతాలు హైదరాబాద్‌కు అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ దీపం కింద చీకటిల అభివృద్ధి చెందలేకపోతున్నాయని గుర్తు చేశారు. అదేవిదంగా పారిశ్రామిక, విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో అట్టడుగు స్థానంలో నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు భద్రేశ్వర్, పలువురు ఉద్యమ కారులు ఉన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్





**ఉప్పల్, జూలై 13, (ప్రజా జ్యోతి) :** రామంతపూర్ పెద్దచెరువు భాగంలో గత 40 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదప్రజానీకాన్ని వెంటబెట్టుకొని ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సోమశేఖర్ గౌడ్ రఘుపతి గౌడ్ తదితరులతో కలసి సోమవారం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని వారి కార్యాలయంలో కలిసి గుడిసె వాసులకు డబల్ బెడ్రూంలో ఇల్లు కేటాయింపుపై చర్చించడం జరిగింది. అందుకు వారు స్పందించి త్వరలోనే ఈ పేద కుటుంబాలకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని హౌసింగ్ బోర్డ్ అధికారులను ఆదేశించడం జరిగింది.

# చిన్నారులకు ఆల్బెండాజోల్ తప్పనిసరి వేయించాలి

**– మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి**
**– చిన్నారులకు ఆల్బెండాజోల్ మాత్రలు వేసిన చైర్మన్**



**చేవెళ్ల జూలై 13 (ప్రజాజ్యోతి) :** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అందించే ఆల్బెండాజోల్ మాత్రలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వేయించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికీ ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు ఉచితంగా ఆల్బెండాజోల్ మాత్రలను అందజేస్తోందన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగులను సమర్థవంతంగా నివారించడంతో పాటు పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, పోషకాహార శోషణ మెరుగుపడుతాయని వివరించారు. జూలై 20న మరో విడత ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల ఏఎంఓ డాక్టర్ ఎ.వేదశ్రీ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టరేట్ ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ధర్నా.. కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

కరీంనగర్ బ్యూరో, జులై 13( ప్రజాజ్యోతి ) జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొమ్మెర తిరుపతి రెడ్డి, జిల్లా నాయకుడు






బండోజు శ్రీకాంత్ మాట్లాడుతూ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అర్హులైన పేద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు గృహ నిర్మాణానికి సహాయం అందించాలని కోరారు.కరీంనగర్ జిల్లాలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిడేషన్ కార్డులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. త్వరలో కమిటీ ఆధ్వర్యంలో మిగతా జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలనీ కలెక్టర్ ను కోరారు అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో జయేందర్, రమణ, శ్రీనివాస్, సతీష్, అరవింద్, సంపత్, రవీందర్, ప్రవీణ్ రెడ్డి, శాంతికుమార్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నులి పురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన విప్

వేములవాడ,జులై,13:ప్రజాజ్యోతి. ఆరోగ్యమే మహా భాగ్యం.. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలనిధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ప్రతి సంవత్సరం రెండు సార్లు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ చేస్తున్నాం. మొన్నటి రోజున పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇటీవల 14 సంవత్సరాలు ఉన్నబాలిక లకుముఖగర్భసాయ క్యాన్సర్ రాకుండా, హెచ్.పి. వి.వ్యాక్సిన్ వేయడం



జరిగింది. ప్రజా ప్రభుత్వంలో గురుకుల పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగింది.. మెనూ ప్రకారం చక్కటి నాణ్యమైన భోజనం విద్యార్థుల అందజేస్తున్నాం. రానున్న రోజుల్లో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరగతులు ప్రారంభం.. హైదారాబాద్ ,డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు వేస్తున్నాం. ఆరుట్ల లొ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం చేసుకున్నాం.. గ్రామీణ ప్రాంత వాతావరణం విద్యార్థులకు దూరం చేయకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం.. విద్యార్థులు తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదు.. కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలి.


## మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన కేటీఆర్....

ఎల్లారెడ్డిపేట జూలై 13( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామంలోమాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు తల్లి మరణించిన విషయం తెలిసిందే ఈరోజు



సోమవారం మధ్యాహ్నం బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరిసిల్ల శాసనస భ్యులు కల్వకుంట్ల తారక రామారావు చీటీ లక్ష్మణరావు, రామారావులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తుల ఉమా జిందన్ చక్రపాణి తోట ఆగయ్య అందే సుభాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిదుగురి గోవర్ధన్ గౌడ్ ఫోన్లో పరామర్శించిన కేటీఆర్.....



ఎల్లారెడ్డిపేట జూలై 13( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన చిదిగోరు గోవర్ధన్ గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లుడు ఆకాష్ గౌడరెండు రోజుల క్రితం మహారాష్ట్ర లో శ్రీరాంపూర్ లో దారుణంగా హత్య చేసిన విషయాన్ని తెలిసిన వెంటనే భిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఫోన్లో పరామర్శించారు హత్య ఉదాంతాన్ని తెలుసుకొని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మనోబలం ఉండాలని గోవర్ధన్ గౌడ్ కి సూచించారు .మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి

కరీంనగర్ బ్యూరో, జులై 13( ప్రజాజ్యోతి ) ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం దున.. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభ్యత్వ నమోదులో ఇప్పటికే రాష్ట్రంలోనే జిల్లా ముందు వరుసలో ఉందని.. ఉద్యోగులు స్వచ్ఛందంగా సభ్యత్వం సమర్పించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోనేందుకు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ





కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 59, కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి రాష్ట్ర గవర్నర్, సీఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నం స్వీకరించాలని కోరారు. లక్ష్యం చేరుకున్న పలు శాఖల ఉన్నతాధికారులను అభినందించారు. లక్ష్యం చేరుకోవాల్సిన మిగతా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ.. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఉన్నత అధికారులు నెలలో చేపట్టే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, వార్డుల వారీగా నెలకొన్న పారిశుద్ధ్యం, కల్వర్టులు, రోడ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా.. జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొస్తే.. అవసరమైన నిధులు మంజూరు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయా మండలాల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విలేజ్ డైరెక్టరీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు గ్రామాల మౌలిక వసతులపై సమగ్ర సర్వే
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,జూలై 13( ప్రజాజ్యోతి ) : పాపులేషన్ సెన్సస్–2027లో భాగంగా నిర్వహించనున్న విలేజ్ డైరెక్టరీ సర్వేను అత్యంత కచ్చితత్వంతో, పకడ్బందీగా నిర్వహించాలని చేసుకొని, సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణలో చర్చించిన అంశాలను మరింత లోతుగా అర్థం చేసుకుని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు, మున్సిపాలిటీలలో విలేజ్ డైరెక్టరీ సర్వే నిర్వహించనున్నట్లు డిపార్ట్‌మెంట్కు పంపిస్తారు. అనంతరం రాష్ట్ర సెన్సస్ అధికారులు ధృవీకరించి, పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్, ఢిల్లీకి ఫార్వర్డ్ చేస్తారు. తుది పరిశీలన అనంతరం ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ) విడుదల చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 16 మండలాల నుంచి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక్కో గ్రామ పాలన అధికారి లేదా పంచాయతీ కార్యదర్శితో పాటు మూడు మున్సిపాలిటీలు,





జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ చిత్రా మిశ్రా గ్రామ పాలన అధికారులు (జీపీఓలు), పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్‌డీ) ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో గ్రామ పాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులు జూలై 13 నుంచి జూలై 16 వరకు జరగనున్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అవగాహన తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఆస్పత్రులు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక విద్యాసంస్థలు, పశువైద్య సేవలు తదితర మౌలిక వసతులతో కూడిన తొమ్మిది సెక్షన్లకు సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట నమూనాలో సేకరించి పాపులేషన్ సెన్సస్ యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. సేకరించిన సమాచారాన్ని సంబంధిత 16 మండలాల ఛార్జ్ ఆఫీసర్లు/తహసీల్దార్లు, మూడు మున్సిపాలిటీల కమిషనర్లు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం పాపులేషన్ సెన్సస్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాందత్తా రెడ్డి, జిల్లా గణాంక అధికారి, అడిషనల్ డిస్ట్రిక్ట్ సెన్సస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు, రాష్ట్ర సెన్సస్ విభాగానికి చెందిన తిరుపతి, శివప్రసాద్ రెడ్డి, జిల్లా సెన్సస్ విభాగం డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జ్యోతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

### డాక్టర్ ప్రియాంకకు పీజీ విద్య కోసం చెక్కు అందజేత

- అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- డాక్టర్ ప్రియాంకకు పీజీ విద్య కోసం చెక్కు అందజేత

కరీంనగర్ బ్యూరో, జులై 13( ప్రజాజ్యోతి ) తెలంగాణ ఉద్యమ అమరవీరుడు, దివంగత కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్)సోమవారం పరామర్శించారు. కరీంనగర్‌లోని కిష్టయ్య నివాసానికి వెళ్లిన కేటీఆర్, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కిష్టయ్య చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తదితరులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కిష్టయ్య సతీమణి పద్మావతి, కుమారుడు రాహుల్, కోడలు వర్ష, కుమార్తె డాక్టర్ ప్రియాంకతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల జన్మించిన కిష్టయ్య మనవడు వేదాంత్ రాఘవ కిష్టయ్యను కేటీఆర్ ఆశీర్వదించారు. చిన్నారికి వస్త్రాలు, కానుకలు అందజేయడంతో పాటు కిష్టయ్య పేరులోని 'కే' అక్షరంతో రూపొందించిన ప్రత్యేక లాకెట్‌ను బహూకరించారు. అలాగే కేసీఆర్ కిట్‌ను అందించారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆత్మీయంగా గడిపి ధైర్యం చెప్పారు. తమ ఇంటికి వచ్చి పరామర్శించడంతో పాటు



కిష్టయ్య కుమార్తె డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్యాభ్యాసం కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన ఆర్థిక సహాయంలో భాగంగా ఫీజుల చెక్కును కేటీఆర్ అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అమరవీరుడు కిష్టయ్య మనవడిని ఆశీర్వదించి, కుమార్తె విద్యకు ఆర్థిక సహాయం అందించిన కేటీఆర్‌కు కిష్టయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ చూపిన ఆప్యాయత, ఆదరణ తమను భావోద్వేగానికి గురిచేసిందని వారు పేర్కొన్నారు.

## రాగినేడు నాగలింగేశ్వరాలయంలో మహాశైవాక్షయోగం

పెద్దపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం, సోమవారం ఒకే రోజు కలిసి వచ్చిన అరుదైన మహాశైవాక్షయోగం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా "ఓం నమః శివాయ" నామస్మరణతో మారుమోగి భక్తిమయ వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర రోజున స్వామివారిని దర్శించుకుంటే విశేష ఫలితాలు కలుగుతాయనే విశ్వాసంతో జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై శ్వేత కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ప్రతినిధి సోమ కుమార్ శ్రీ నాగలింగేశ్వర స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు క్యూలైన్లు, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. భక్తుల కోలాహలంతో రాగినేడు శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది.



## ఘనంగాతెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట జూలై 13 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జన్మదిన వేడుకలు తెలంగాణ స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి, నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమం మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు బ్రెడ్‌లు, పండ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, గంభీరావుపేట మండల





మరియు పరిసర గ్రామాల అభివృద్ధికై నిరంతరం పర్యవేక్షిస్తు పలు అభివృద్ధి కార్యక్రమాలు చెపెట్టారు. ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రానున్న రోజుల్లో మండలంతో పాటు అన్ని గ్రామాలను అభివృద్ధి దశగా నిరంతరం కృషి చేస్తున్నారని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ సాహెబ్ జిల్లా నాయకులు, మోహిజ్,మాజీ ఎంపిటీసీ వర్ద రాములు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి,పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, రాజా గౌడ్, యెల్ల బాలకృష్ణ, సాజత్, జుబేర్, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్బర్, గోపగారి లక్ష్మి నారాయణ గౌడ్, అక్క పెల్లి బాలయ్య, కిషన్ గౌడ్, మహారాష్ట్ర దేవన్న, బంగ్లా రాజు గౌడ్, యూత్ నాయకులు లక్కం బాబు, నిశాంత్, దేశెట్టి రాజశేఖర్, టేకుమల్ల ప్రవీణ్, ఇర్ఫాన్, తాజుద్దీన్,శనిగరపు నరేష్, యండి హబీబ్, యాదుళ్ళా, జోగు సురేష్ , కూడెల్లి ప్రవీణ్, శేఖర్, శ్యామ్, అంబటి ఎల్లయ్య దుబాసి నర్సింలు అల్లెపు రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ.

గంభీరావుపేట జూలై 13 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను సోమవారం పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయ లక్ష్మి గారి అధ్యక్షతన కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పాక ధర్మపురి జంతు శాస్త్ర విభాగము అధిపతి కె.వి బిక్షమయ్య మరియు లింగన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్ అభినయ్ గారి సంయుక్త ఆధ్వర్యంలో గంభీరావుపేట గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్ , సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 19 సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత ఆవశ్యకమైన వని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. 199 మంది విద్యార్థులకు నులిపురుగుల( ఆల్బెండజోల్) మాత్రలు అందజేశారు. ఈ మాత్రలను వేసుకున్నట్లయితే జీర్ణ వ్యవస్థలో ఉండే నులిపురుగులను క్రమంగా తీసివేసి ఆరోగ్యమైన జీర్ణవ్యవస్థను ఉంచి మంచి ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ప్రభాకర్ , ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై ఆంజనేయులు టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ ఆదివిష్ణు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సీతామహాలక్ష్మి, ప్రమీల, కొప్పు విజయ , తదితరులు,అధ్యాపకులు మనోహర్, శ్రీనివాస్, సుచరణ్,కృష్ణ ప్రసాద్ శంకర్,మహేష్ శైలజ,దీపిక, తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

ఇల్లంతకుంట జూలై 13 (ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూర్ గ్రామంలో సోమవారం రోజు మధ్య మానేరు జలాశయం కింద ఉన్న వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను గ్రామ రైతులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా , బీఆర్ఎస్



నాయకుడు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ, పొత్తూర్ గ్రామ వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు, తరలింపు జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో గ్రామంలో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయని తెలిపారు.అక్రమ ఇసుక తవ్వకాలను సంబంధిత అధికారులు వెంటనే నిలిపివేసి, వాగు పరిసరాలను పరిరక్షించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బండారి నరేష్, రైతులు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎంసి ఆనంద్ జన్మదిన వేడుకలు

● ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, బృందం



**సత్తుపల్లి జూలై13 (ప్రజాజ్యోతి)** సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు జన్మదిన వేడుకలను ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన బృందం సోమవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమ ఆనంద్ బాబు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరింత సేవలు చేయాలని, భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని అష్టైశ్వర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షట్రాక్ బాబు, ఇక్బాల్, వెంకటేశ్వర్లు తన్నీరు శ్రీనివాస్, శ్రీపాటి శ్రీనివాస్ ,ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యోగ అవకాశాలకు నిలయం మిస్ట్ కళాశాల

● మూడో సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలు



**సత్తుపల్లి జూలై13 (ప్రజా జ్యోతి)** మదర్ థెరిసా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (మిస్ట్) కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో నెల రోజులపాటు నిర్వహించిన, ఇంటర్న్‌షిప్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ అనంతరం విద్యార్థులు మూడో సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలు పొందడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు మూడో సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలు పొందడం కళాశాలకు గర్వకారణమని, ఇది కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్య, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఉదయ్ కిరణ్ భార్గవ్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కొప్పుల రామకృష్ణ రెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. సివిల్ ఇంజినీరింగ్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకుంటే మూడో సంవత్సరం నుంచే మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


# జైలుద్దీన్ కుటుంబానికి అండగా మధుబాబు



**సత్తుపల్లి జూలై13 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన సయ్యద్ జైలుద్దీన్ వెల్డింగ్ వర్క్ చేస్తూ,అనారోగ్యం తో కొద్దిరోజుల క్రితం మృతి చెందినారు. విషయం తెలుసుకున్న గంగారం గ్రామ విధేయుడు,అభివృద్ధి కి ఆరాధ్యుడు దాసరి మధు మోహన్ రెడ్డి (మధుబాబు)ఆ కుటుంబ సభ్యులకు చేయూతగా ఉండేందుకు సోమవారం 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కొంతమేరకు కుటుంబానికి సహాయ పడేందుకు నా సహాయ సహకారాలు అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు బాబు యూత్ సభ్యులు ఉన్నారు.

### రోడ్లపై కేజ్ వీల్స్

# ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రోడ్లపై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామాల వరకు మెరుగైన రహదారులను నిర్మిస్తోందని, కాబట్టి వాటిని సురక్షితంగా ఉంచడం, రోడ్డు దెబ్బతినకుండా చూసుకోవడం అందరి బాధ్యతని అన్నారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ అమర్చడం సాధారణమే అయినప్పటికీ,పొలాల వద్ద పనులు ముగిసిన తర్వాత కేజ్ వీల్స్ తొలగించిసాధారణ టైర్లు వేసుకోవాలి. లేదా రోడ్లకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు. వ్యవసాయ పనులకు ఉపయగించే కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామ శివారులో కాకర్లపల్లి నుండి రుద్రాక్షపల్లి మధ్య గల ఆర్ అండ్ బి రోడ్డులో రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు నడుపుతున్నారని, వాటితోనే రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్లకు,యజమానులైన సారా కృష్ణ, పమ్మి కృష్ణయ్య, గుత్తి ముత్యాలరావు, బోసి కొర్రాజులు పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, రైతులు,ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. ఎవరైనాని బంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినా లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే డయల్ --100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

# బద్దుతండ ఆటో అడ్డా కమిటీ ఎన్నిక



**టేకులపల్లి,జూలై 13,ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో బద్దుతండ ఆటో అడ్డా కమిటీ ఎన్నికలు నిర్వహించినట్లు ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ తెలిపారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బానోతు లక్ష్మణ్, కార్యదర్శిగా బోడా మోహన్‌తో పాటు మరో ఐదుగురు సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డి. ప్రసాద్ మాట్లాడుతూ నూతన కమిటీ ఆటో కార్మికుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి రూ.12 వేల నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేసి చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి

● గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి)** నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని రాజీవ్ కాలనీ 7వ వార్డు లో గల వారికి శ్రీరాముల లక్ష్మి,కృష్ణ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది. వాళ్లు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని, సోమవారం గృహప్రవేశం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. గృహప్రవేశం చేసేందుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం పంపించగా,ఆమె ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేసినారు. దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి ఫ్రైమ్ అందజేసి, త్వరగా నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుంచి ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూపులు చూసి, ఈరోజు గృహప్రవేశం చేస్తుంటే వారె నోముల్లో ఆనందం వెలకట్టలేనిదని అన్నారు. నిరుపేదల లో ఆనందం చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని,అభివృద్ధి కి చిరునామా అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను బొకే,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వార్డ్ కౌన్సిలర్ నసీమా షరీఫ్, హకీం,శరత్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నాయకులు నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, రాజీవ్ కాలనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రామారావు, కాంగ్రెస్ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ● ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని,ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,డీపీఎం,సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలి

● జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు ● అధికారుల సలహా మేరకు ఎరువులు, పురుగు మందులు వాడాలి

● జులై 14న రైతు వేదికలో "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్






**అశ్వాపురం, జులై 13,ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం జిల్లా వ్యవసాయ అధికారి పర్యటించి తిరుమల గూడెం గ్రామం లో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎల్-నినో ప్రభావం, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వి. బాబురావు సూచించారు. అనంతరం పంట పొలాలను సందర్శించి వరి, ఇతర పంటల పరిస్థితి, నేలలో తేమ, సాగునీటి లభ్యత, కీటకాలు, తెగుళ్ల పరిస్థితులను పరిశీలించి రైతులకు పంట యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. వర్షపాతం పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన నేల తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలని, వర్షాలు ఆలస్యమైతే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించాలని సూచించారు. నేలలో తేమ లేనప్పుడు యూరియా వంటి నత్రజని ఎరువులు వేయరాదని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలతోనే ఎరువులు, పురుగుమందులను వినియోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా జూలై 14, 2026 ఉదయం 10.00 గంటలకు రైతు వేదికలో "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. "వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు" అంశంపై వ్యవసాయ నిపుణులు రైతులకు శాస్త్రీయ సూచనలు అందిస్తారని, మణుగూరు డివిజన్ పరిధిలోని రైతులందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అ మహేష్ చంద్ర చటర్జీ, సర్పంచ్ జాను,ఉప సర్పంచ్ హర్ష ,వ్యవసాయ విస్తరణాధికారులు ప్రశాంత్, పంచాయతీ సెక్రెటరీ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

### చిన్నారుల ఆరోగ్యానికి

# నులిపురుగుల నివారణ అత్యంత కీలకం

– జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




**టేకులపల్లి, జూలై 13, ప్రజాజ్యోతి:** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా1నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు అందజేయడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. ఈ మాత్రల వినియోగం వల్ల పిల్లల్లో పోషకాహార శోషణ మెరుగుపడటంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదల, విద్యాభ్యాసంలో చురుకుదనం పెరుగుతుందని వివరించారు. పాఠశాలలు,కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించేలా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్రబోస్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,ప్రజాప్రతినిధు లు, ఉపాధ్యాయు లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




### టేకులపల్లి నూతన ఎస్ఐకి ఇల్లందు

# డివిజన్ టిప్పర్ అసోసియేషన్ మర్యాదపూర్వక సన్మానం

**టేకులపల్లి, జూలై 13, ప్రజాజ్యోతి** టేకులపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్‌ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన కె. తిరుపతిని ఇల్లందు డివిజన్ టిప్పర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు డివిజన్ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.నరసింహరావు,ఉపాధ్యక్షుడు బోడ మంగీలాల్ నాయక్, కార్యదర్శి ఎ. వెంకటేష్ నూతన ఎస్ఐకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.



శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని కోరుతూ, పోలీసు శాఖకు టిప్పర్ అసోసియేషన్ తరపున అవసరమైన సహకారం అందిస్తామని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

### ఆల్బెండజోల్ పంపిణీ

# చేసిన సర్పంచ్ మేదరి టోనీ



**కారేపల్లి, జూలై 13, ప్రజాజ్యోతి:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లరో గల జిల్లా పరిషత్ హైస్కూల్ ,మోడల్ స్కూల్ నందుగల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలగు ఆల్బెండజోల్ లను సింగరేణి సర్పంచ్ – మేదరి టోనీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, డాక్టర్ బి.సురేష్, లలిత, అనిత, దేవ కరుణ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 45 శాతం పూర్తి

### – పట్టణ ప్రాంతాల్లో వేగం పెంచాలని కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం

వికారాబాద్ ప్రతినిధి, జూలై 13( ప్రజా జ్యోతి): జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల వారీగా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో



జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని కలెక్టర్ వివరించారు. డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేసేందుకు వాలంటీర్లు, ఆశా వర్కర్లు, కళాశాల విద్యార్థుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతూ, ప్రతి రోజూ కనీసం 10 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ మందగించిందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచాలని ఆదేశించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారంలను వెంటనే అందజేసి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి స్వర్ణలత, ఆర్డీవో వాసు చంద్ర, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుడికి ప్రత్యేక పూజలు

### శివాలయంలో సందడే సందడి ఘనంగా మహా శైవక్ష యక్షం

రఘునాథపల్లి, జులై 13( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం అత్యంత అరుదైన మహా శివయోగ్యం రోజు కావడంతో తెల్లవారుజాము నుండి మహిళ భక్తులు ప్రజలు శివాలయంకు రావడంతో సందడే సందడి నెలకొంది. మండలంలోని వివిధ శివాలయంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్



శర్మ నేపథ్యంలో అభిషేకాలు అర్చనలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు పరమాశివుడికి ప్రత్యేక పూజలతో పాటు నైవేద్యాలు సమర్పించారు. వారు మాట్లాడుతూ... శివపార్వతుల ఆశీస్సులుతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవుని కోరారు. మహిళా భక్తులు ప్రత్యేకంగా ఆలయం రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి రాజేశ్వరి దంపతులు,ప్రముఖ వ్యాపారవేత్త కూరెళ్ళ వేద కుమార్ రాధ, కూరెళ్ల వినయ్ కుమార్ వాణి దంపతులు, కందుల అనిల్ కుమార్,బాన్నే పరశురామ్ గౌడ్, లాగిశెట్టి లింగయ్య, కదారి చిన్న నాగేష్, పోకల పోషణం,పేర్ని లెనిన్ దీపిక దంపతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీతో కాంగ్రెస్ నేతల మర్యాద భేటీ

భూదాన్ పోచంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిను భూదాన్ పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు



ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మండల అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు పాక మల్లేష్ యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, వంకమామిడి సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్, భువనగిరి కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్, శాపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జలాలు విడుదల చేయాల్సిందే

నిజామాబాద్,జులై13(ప్రజాజ్యోతి): తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, కాళేశ్వరం జలాల విడుదలపై ముప్కల్ కాళేశ్వరం రివర్స్ పంపింగ్ కేంద్రం వద్ద బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం రక్తదానం చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు రక్తదానం చేసికాళేశ్వరం జలాలు రైతులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మఖ్తల్ అభివృద్ధికై మరో చారిత్రాత్మక అడుగు

### మఖ్తల్ - నారాయణపేట మధ్య హ్యామ్ రోడ్డు
### రూ.237 కోట్లతో నాలుగు లైన్లరోడ్డుకు శంకుస్థాపన
### సురక్షితమైన రవాణా వ్యవస్థ ప్రభుత్వ లక్ష్యం
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 13 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, మఖ్తల్ నియోజకవర్గాన్ని గత పాలకులు అభివృద్ధిలో వెనకపడేశారన్న మాటకు మఖ్తల్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిని చూస్తేనే తెలుస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రూ.237 కోట్లతో నిర్మాణం కాబోతున్న మఖ్తల్ –నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఊట్కూర్ మండలం తిప్రాస్ పల్లి గ్రామం నుండి కాచువార్ టోల్గేట్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి మఖ్తల్ నియోజకవర్గంలో హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికు రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య,యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్,జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు ప్రజాప్రతినిధులు కలిసి రూ.237 కోట్లతో నిర్మించనున్న మక్తల్–నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన చేసి,హ్యామ్ రోడ్ల పైలాన్‌ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో ఈ రోజు ప్రారంభమైన రోడ్ల నిర్మాణ పనులు చారిత్రాత్మకమైనవని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలనే ప్రాధాన్యంగా తీసుకొని ఈ భారీ రహదారి ప్రాజెక్టులను మంజూరు చేసిందని తెలిపారు. మఖ్తల్ నుంచి నారాయణపేట వరకు రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా అగ్నిపరీక్షగా మారిందన్నారు. దాదాపు పది మంది జిల్లా పాలన అధికారులు, పలువురు ఎమ్మెల్యేలు మారినా ఈ రోడ్డు మంజూరు కాలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పిందని, కానీ నాణ్యమైన రహదారుల



నిర్మాణంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పదేళ్ల పాటు మాటలు, ప్రచార ఆర్భాటాలు, రంగురంగుల హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నిర్మించిన రహదారులు కూడా నాసిరకంగా ఉండటంతో వందలాది గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల రవాణా కష్టాలు తొలగించాలనే సంకల్పంతో రూ.237 కోట్లతో మఖ్తల్–నారాయణపేట నాలుగు లైన్ల రహదారిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గానికి ఏ అభివృద్ధి పని కోరినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు వెంటనే సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని, ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధి బాటలో దూసుకుపోతోందని, ప్రజలు స్వేచ్ఛగా, గౌరవంగా జీవించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. మక్తల్ అభివృద్ధి ప్రయాణానికి ప్రజల ఆశీర్వాదం,సహకారం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో రూ.573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశాం, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి కాక ముందు నుంచే ప్రతి సమావేశంలో మఖ్తల్–నారాయణపేట రహదారి గురించి ప్రస్తావిస్తూ, ఈ రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని నిరంతరం కోరేవారని, ఆ విజ్ఞప్తికి అనుగుణంగానే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. గతంలో తాను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిగా ఉన్నానని, ఇక్కడి రహదారుల పరిస్థితిపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక



పరిస్థితి క్లిష్టంగా ఉందనీ, గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్, రవాణా, ఆర్అండ్‌బీ శాఖల్లో చేపట్టిన పనులకు సుమారు రూ.40 వేల కోట్ల బకాయిలు మిగిల్చడంతో పాటు రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం రాష్ట్రంపై మోపారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రోడ్లను సరిగా అభివృద్ధి చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, మరి ముఖ్యంగా మఖ్తల్ నియోజకవర్గాన్ని గత పాలకులు అభివృద్ధిలో వెనకపడేశారన్న మాటకు మఖ్తల్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిని చూస్తేనే తెలుస్తోందని ఆయన విమర్శించారు. ఈ రోజు శంకుస్థాపన చేసిన మఖ్తల్–నారాయణపేట రహదారిని 12 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి, ప్రజలు కేవలం 20 నిమిషాల్లో నారాయణపేటకు చేరుకునేలా నిర్మిస్తామని తెలిపారు. రహదారి విస్తరణకు ప్రజలు సహకరించి అవసరమైన భూమిని ఇవ్వాలని, భూములు ఇచ్చే వారికి ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందనీ, రహదారి నిర్మాణం విషయంలో అవసరమైన పరిపాలన అనుమతులన్నింటినీ తొందరగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ను మంత్రి ఆదేశించారు. మంచి రహదారులు ఉంటేనే పరిశ్రమలు వస్తాయనీ, వ్యాపారాలు పెరుగుతాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అభివృద్ధికి నాణ్యమైన రోడ్లే పునాది అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలం నాటి బిల్లుల కోసం ఇప్పటికీ కాంట్రాక్టర్లు తిరుగుతున్నా, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, అన్నింటికి కలిపి ఏడాదికి 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, తమ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని చెప్పారు. తాము ప్రచారం కంటే పనులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఒక్క ప్యాకేజీలో రూ.547 కోట్లు అందులో 4 లైన్ల రోడ్డు నిర్మాణం అంటే ఆషామాషీ కాదు అని అన్నారు. రోడ్డు వ్యవస్థ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి పట్టుదల, ఏమన్నా చేయాలన్న తపన ఉన్న నాయకుడు అని కొనియాడారు. సాగునీటి పరంగా మక్తల్ మంచి పురోగతి సాధిస్తుందని, వచ్చే ఎన్నికల నాటికి సాగునీటి వనరులు ఇక్కడ గణనీయంగా పెరుగుతాయని జూపల్లి తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే 30వేల కోట్ల తో ఇందిరమ్మ ఇండ్లను నిర్మింప చేస్తున్నామన్నారు. ఇటీవల రోజు 1000 కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రతీ నియోజక వర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మింప చేస్తున్నామని మంత్రి తెలిపారు. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజక వర్గ రూపురేఖలు మారుతాయని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మార్కెట్ చైర్మన్ లు రాధా లక్మారెడ్డి,సదా శివా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్ అండ్ బీ సీ ఈ వెంకటేశ్వర్ రావు, ఎస్.ఈ రాజేందర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్, కాంగ్రెస్

భద్రాద్రి కొత్తగూడెం,జూలై13(ప్రజాజ్యోతి): సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని



తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల–2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం పక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్ను కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్–8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయాలు, సింగరేణిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడమే సంస్థ పరిస్థితి దిగజారడానికి దారితీసిందని విమర్శించారు.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. సింగరేణి నుంచి తీసుకున్న బొగ్గు, విద్యుత్ బకాయిలను చెల్లించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.24 వేల కోట్ల అప్పు మిగిల్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 49 శాతం వాటా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి అభివృద్ధి కోసం కేంద్రాన్ని సమర్థవంతంగా సంప్రదించలేదని, ఈ రెండు పార్టీలు సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం

ములుగు,జులై13(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సాధ్యమైనంత మేర వినియోగించు కోవాలని నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సమక్క బ్యారేజ్‌లో గేట్లు మూసివేయడం వల్ల 71 మీటర్ల ఎత్తులో నీటి నిల్వలు ఉన్నాయని, అందువల్ల దేవాదుల ప్రాజెక్టు ద్వారా 7 మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వస్సల్ టోప్పో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సమక్క బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు గోదావరి జలాల వినియోగం, కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారని, వారి సూచనలను పాటిస్తున్నామని తెలిపారు. పారే నీటినే ఎత్తుకునే అవకాశం ఉంటే మూడు బ్యారేజీలు ఎందుకు నిర్మించారో మాజీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 22 రిజర్వాయర్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని వెల్లడించారు. సమక్క బ్యారేజ్‌లో నీటిని నిల్వ చేస్తే పంపింగ్ సులభమవుతుందని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి ప్రవహించే నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉన్నప్పుడు భారీ బ్యారేజీల నిర్మాణం ఎందుకు చేపట్టారో మాజీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఇంజినీర్ల సూచనల మేరకే ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో నిర్మించిన అనేక డ్యామ్‌లు సురక్షితంగా ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్యారేజీలు మాత్రం నాణ్యత సమస్యలతో నిలిచిపోయాయని ఆరోపించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా సాగు, తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## హైదరాబాద్ లోని మాద్యుల స్ ను సందర్శించిన ఐటీడీఏ పీవో మంద మకరందు

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 13 (ప్రజా జ్యోతి): హైదరాబాద్ లోని మాద్యుల స్ అకాడమిని ఐటిడిఏ ఉ ట్నూర్ ప్రాజెక్టు అధికారి మం ద మకరందం సందర్శించారు. గిరి శిక్షణ సహాయం కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతా లకు చెందిన పేద, ప్రతిభావం తులైన విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐఐటీ–జేఈఈ కో చింగ్ అందిస్తున్నారు. ఇందు లో భాగంగా హైదరాబాద్‌లోని మాద్యులస్ కాలేజీ సహకా రంతో గత విద్యా సంవత్సరం లో 15 మంది గిరిజన విద్యార్థులను ఐఐటీ–జేఈఈ కోచిం గ్‌లో చేర్పించగా, ఈ విద్యా సంవత్సరంలో కూడా మరో 15 మంది విద్యార్థులకు ప్రవే శం కల్పించారు. మాద్యులస్



అకాడమీ ఐఐటీ–జేఈఈ శిక్ష ణలో ప్రత్యేక నైపుణ్యంతో ప నిచేస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మందా మకరందు, ఐ.ఏ.ఎస్., ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ ఉట్నూ ర్ మాద్యులస్ కాలేజీని సంద ర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షం గా మాట్లాడారు. వారి విద్యా భ్యాసం, కోచింగ్ పురోగతి, వ సతి, భోజనం తదితర సౌక ర్యాలపై ఆరా తీశారు.విద్యా ర్థులు ఐఐటీ–జేఈఈ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిం చి ఉన్నత విద్యాసంస్థల్లో ప్ర వేశాలు పొందాలని ఆకాంక్షి స్తూ, అందుబాటులో ఉన్న అవ కాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చద వాలని సూచించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు అభి వృద్ధికి ఐటీడీఏ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమం గిరిజన వి ద్యార్థుల్లో పోటీ పరీక్షలపై అ వగాహన పెంపొందించడంతో పాటు, వారిని జాతీయ స్థా యి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ప్రోత్సహించే దిశగా ఒక ము ఖ్యమైన ముందడుగుగా నిలు స్తోంది.

## టీజీటెట్-జూన్ 2026 ఫలితాల విడుదల

### ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్ 21న విడుదల చేస్తామన్న విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్

హైదరాబాద్,జులై13(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీజీటెట్–జూన్ 2026 ఫలితాలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. జూన్ 16 నుంచి 22 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో 10 సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,53,752 మంది దరఖాస్తు చేసుకోగా, 1,15,028 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 50,544 మంది అర్హత సాధించగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 43.94గా నమోదైంది. పేపర్–1లో ఉత్తీర్ణత శాతం 65.29గా ఉండగా, పేపర్–2 (మ్యాథ్స్ అండ్ సైన్స్)లో 40.76 శాతం, పేపర్–2 (సోషల్ స్టడీస్)లో 25.79 శాతం అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్ నోటిఫికేషన్‌ను జూలై 21న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఆ పరీక్షలు సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు సీబీటీ విధానంలో నిర్వహించబడతాయి. ఇకపై ప్రతి సంవత్సరం మొత్తం నాలుగు టెట్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో రెండు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు, మరో రెండు సాధారణ అభ్యర్థులకు కేటాయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్ నోటిఫికేషన్ జూలై 21న విడుదల కానుంది. ఈ పరీక్షలు సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు సీబీటీ విధానంలో నిర్వహించబడతాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967